



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 11 సంచిక :118 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం గురువారం 2 జనవరి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :118 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM THU 2 JANUARY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## అమరావతి నిర్మాణం పూర్తయితే
# సినిమాలన్నీ ఏపీలోనే!

- మంగళగిరి టీడీపీ ప్రధాన కార్యాలయానికి విచ్చేసిన చంద్రబాబు
- ఎన్టీఆర్ భవన్ లో మీడియాతో చిట్ చాట్
- అమరావతిలో సినిమాలకు మంచి మార్కెట్ ఉంటుందని వ్యాఖ్యలు
- ప్రస్తుతం హైదరాబాద్ సినిమాలకు హబ్ గా ఉందని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో చిట్ చాట్ సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సినిమా రంగంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం సినీ రంగానికి హైదరాబాద్ నగరం హబ్ గా మారిందని అన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం కల్పించిన అవకాశాల వల్లే ఇది సాధ్యమైందని స్పష్టం చేశారు. కొంతకాలంగా సినిమాలకు ఓవర్సీస్ మార్కెట్ బాగా పెరిగిందని తెలిపారు. అమరావతి రాజధాని నిర్మాణం పూర్తయితే సినిమాలన్నీ ఇక ఏపీలోనే అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. అమరావతిలో సినిమాలకు మంచి మార్కెట్ ఉంటుందని నమ్మకం వ్యక్తం చేశారు.

**ఇంద్రకీలాద్రి కనక దుర్గమ్మను దర్శించుకున్న సీఎం చంద్రబాబు**

పెన్ పవర్ డెస్క్: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నూతన సంవత్సరం సందర్భంగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన కనక దుర్గమ్మను దర్శించుకున్నారు. దర్శనానంతరం పండితులు సీఎంకు వేదాశీర్వచనాలు పలికి... తీర్థప్రసాదాలను అందజేశారు. అంతకుముందు సీఎం చంద్రబాబుకు అర్చకులు, సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఇక కొత్త సంవత్సరం సందర్భంగా అమ్మవారి దర్శనం కోసం భక్తులు భారీగా తరలివస్తున్నారు. దాంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు ఘనంగా ఏర్పాట్లు చేశారు.

## దావోస్ సదస్సుకు హాజరుకానున్న ఏపీ సీఎం చంద్రబాబు, నారా లోకేశ్

- దావోస్ లో జనవరి 20 నుంచి వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు
- ఈ నెల 19న దావోస్ బయల్దేరనున్న చంద్రబాబు బృందం
- 'షేపింగ్ ద ఇంటెలిజెంట్ ఏజ్' థీమ్ తో దావోస్ లో ఏపీ బృందం ప్రదర్శన



పెన్ పవర్ డెస్క్:స్విట్జర్లాండ్ లోని దావోస్ లో ప్రతి ఏడాది ప్రపంచ ఆర్థిక వాణిజ్య సదస్సు నిర్వహిస్తుండడం తెలిసిందే. 2025లో జనవరి 20 నుంచి 24 వరకు దావోస్ సదస్సు జరగనుంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు జరిగే ఈ సదస్సుకు ఏపీ సీఎం చంద్రబాబు హాజరవుతున్నారు. ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా ఈ సదస్సులో పాల్గొననున్నారు. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను అంతర్జాతీయ సంస్థలకు వివరించేందుకు దావోస్ వేదికను ఉపయోగించుకోవాలని వివరాలు 2లో..

## శ్రీశైలం జల విద్యుత్ కేంద్రంలో వాటర్ లీక్..
### ఆపకపోతే ఫ్లోర్ శ్లాబ్ పడిపోయే ప్రమాదం



పెన్ పవర్ డెస్క్:శ్రీశైలం: శ్రీశైలం ఎడమగట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో వాటర్ లీకేజీతో ఇబ్బంది తలెత్తినట్టు తెలిసింది. 1వ యూనిట్ డ్రాఫ్ట్ ట్యూబ్ జీరో ఫ్లోర్ నుంచి వారం రోజులుగా నీళ్లు లీకవుతున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. డిసెంబర్ 25న లీకేజ్ సమస్య తలెత్తింది. పంపు మోడ్ జరిగే సమయంలో నీళ్లు ధారలా పడటంతో జెన్ కో అధికారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వివరాలు 2లో..

## ప్రకాశం జిల్లా ఎస్పీకి డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు లేఖ



- రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసు
- నాడు రఘురామ గుండెలపై కూర్చుని హింసించిన వ్యక్తి
- ఆ వ్యక్తిని తులసిబాబుగా గుర్తించిన పోలీసులు
- తులసిబాబుకు నోటీసులు పంపిన ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్
- విచారణ సమయంలో తాను వచ్చి తులసిబాబును గుర్తిస్తానన్న రఘురామ

వివరాలు 2లో..

## ఏపీలో మూడు రోజుల పాటు వాలంటీర్ల నిరసన

- ఉద్యోగ భద్రత కల్పించాలని వాలంటీర్ల డిమాండ్
- నేడు గ్రామ, వార్డు సచివాలయం అడ్మిన్ లకు వినతి పత్రాల అందజేత
- రేపు మోకాళ్ల మీద కూర్చొని భిక్షాటన కార్యక్రమం చేపట్టనున్న వాలంటీర్లు



పెన్ పవర్ డెస్క్:వాలంటీర్లకు న్యాయం చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ వాలంటీర్లు మూడు రోజుల పాటు నిరసన కార్యక్రమాలను చేపట్టబోతున్నారు. ఎన్నికల సమయంలో తమకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరుతూ నిరసన చేపట్టనున్నట్టు స్టేట్ వాలంటీర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు జి. ఈశ్వరయ్య ఒక ప్రకటన ద్వారా వివరాలు 2లో..

## ముగిసిన పేర్ని నాని భార్య జయసుధ పోలీసు విచారణ


- గోడౌన్ నుంచి రేషన్ బియ్యం మాయమైన కేసు
- మచిలీపట్నం పీఎస్ లో విచారణకు హాజరైన జయసుధ
- రెండు గంటల సేపు కొనసాగిన విచారణ



పెన్ పవర్ డెస్క్:తమ సొంత గోడౌన్ నుంచి రేషన్ బియ్యం మాయమైన కేసులో వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని భార్య వివరాలు 2లో..

## అమెరికాలో జనాలపైకి దూసుకెళ్లిన వాహనం... 10 మంది మృతి

- నూతన సంవత్సరాది వేళ అమెరికాలో ఘటన
- ఓ వ్యక్తి పికప్ ట్రక్కును ప్రజలపైకి నడిపిన వైనం
- ట్రక్కు నుంచి దూకేసి కాల్పులు జరిపిన వ్యక్తి



పెన్ పవర్ డెస్క్:నూతన సంవత్సరాది వేళ అమెరికాలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఓ వాహనం జనాలపైకి దూసుకెళ్లిన ఘటనలో 10 మంది దుర్మరణం పాలయ్యారు. మరో 30 మంది గాయపడ్డారు. న్యూ ఆర్లియన్స్ లోని ఫ్రెంచ్ క్వార్టర్ బౌర్బన్ స్ట్రీట్ లో ఈ ఘటన వివరాలు 2లో..

## చంద్రబాబు రాకతో తెలంగాణలో మద్యం అమ్మకాలపై ఎఫెక్ట్




పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా చంద్ర బాబు అధికారం చేపట్టిన తర్వాత తెలంగాణలో మద్యం అమ్మకాలపై ప్రభావం పడింది. తెలంగాణ ఆంధ్ర బార్డర్ ప్రాంతాలలో అప్పటి వరకు జాతరలా వివరాలు 2లో..

## 2025లో కేంద్ర కేబినెట్ తొలి సమావేశం...
# రైతుల కోసం కీలక నిర్ణయాలు!

- 2025 తొలి కేబినెట్ భేటీని ప్రధాని మోదీ రైతులకు అంకితం చేశారన్న కేంద్రమంత్రి
- ఫసల్ బీమా యోజనకు కేటాయింపులను రూ.69 వేల కోట్లకు పెంచుతూ కేబినెట్ ఆమోదం
- డీఏపీ ఎరువుల బస్తాను రూ.1,350కే రైతుకు అందించే పథకం పొడిగింపుకు ఆమోదం




పెన్ పవర్ డెస్క్: కేంద్ర కేబినెట్ బుధవారం నాడు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. 2025లో తొలి కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ప్రధాని నరేంద్రమోదీ రైతులకు అంకితం చేశారని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. రైతుల సంక్షేమం గురించి ప్రధానంగా ఈ కేబినెట్ సమావేశంలో చర్చ జరిగిందన్నారు. పంటల బీమా పథకమైన ప్రధానమంత్రి ఫసల్ బీమా వివరాలు 2లో..

## హ్యాట్సాఫ్ తెలంగాణ పోలీస్
### జీరో క్రైం రేటుతో న్యూఇయర్ సెలబ్రేషన్స్



పెన్ పవర్ డెస్క్: తెలంగాణ పోలీసులు ఫిక్స్ అయ్యారు.. ఫిక్స్ చేశారు.. ఇంకేముందీ ఫర్ ఫెక్ట్ ప్లానింగ్ తో.. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ ను విజయవంతం చేశారు. ఫస్ట్ టైం.. జీరో క్రైం రేటుతో.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా న్యూ ఇయర్ వేడుకులను ప్రశాంతం గా జరిగే విధంగా.. కట్టుదిట్టమైన భద్రతతో సెక్సెస్ అయ్యారు పోలీసులు. ముఖ్యంగా హైదరాబాద్ సిటీలో అయితే న్యూ క్రైం.. జీరో యాక్సిడెంట్స్.. అవును.. హైదరాబాద్ సిటీలోని కోటికి పైగా ఉన్న జనం.. ఒకే రోజు.. ఒకేసారి వేడుకలు చేసుకుంటారు.. వేలాది ఈవెంట్స్ జరిగాయి. హెూటల్స్, బార్లు, పబ్స్, ఫంక్షన్ హాల్స్.. ఇలా అన్ని ఈవెంట్స్ సమాచారం ముందుగా వివరాలు 2లో..

## పిఠాపురానికి పవన్ కల్యాణ్ ఏం చేశారంటే..!




- ఆరున్నర నెలల్లో పిఠాపురం కోసం తాను ఏం చేశాననే వివరాలను పంచుకున్న పవన్
- సమగ్ర అభివృద్ధి నివేదిక-2024 పేరిట రిపోర్టు విడుదల చేసిన డిప్యూటీ సీఎం
- రూ. 2 కోట్ల అంచనా వ్యయంతో టీటీడీ కళ్యాణ మండపం
- రూ. 72 లక్షలతో గొల్లప్రోలులో తాగునీటి సౌకర్యం
- అలాగే డిప్యూటీ సీఎంగా రాష్ట్రానికి తానేం చేశాననే వివరాలను షేర్ చేసిన పవన్

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# ప్రజలకు విద్యుత్ షాక్

రాష్ట్రంలో మరొక విడత విద్యుత్ చార్జీల బాదుడుకు డిస్కం సంస్థలు తెర తీసాయి. జనవరి ఒకటి నుండి విద్యుత్ చార్జీలు పెంచుతూ విద్యుత్తు వోల్టేజీ షాకులిస్తున్నారు. ఏకంగా రాష్ట్ర ప్రజలపై రూ.15,485.36 కోట్ల చార్జీల బాదుడుకు తెర తీశారు. విద్యుత్తు వాడకం తక్కువగా ఉండే శీతకాలంలోనే బిల్లులు ఇలా పేలిపోతుంటే ఇక తరువాత నెలల్లో ఏ స్థాయిలో షాక్‌లు ఉంటాయోననే ఆందోళన పేద, మధ్యతరగతి ప్రజలలో వ్యక్తమవుతోంది. ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో రూ.6,072.86 కోట్ల భారాన్ని గత నెల విద్యుత్ వినియోగం నుంచి వినియోగదారులపై ప్రభుత్వం వేస్తోంది. సర్దుబాటు చార్జీ ప్రతి యూనిట్‌కు సగటున రూ.1.27గా నిర్ణయించిన ఏపీఈఆర్‌సీ దీనిని 15 నెలల్లో వసూలు చేయాలని సూచించడంతో ప్రతి నెలా వినియోగదారులపై ఈ సర్దుబాటు భారం యూనిట్‌కు సగటున రూ.0.63 చొప్పున పడుతోంది. ఇప్పటికే ఓవైపు ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల వరకూ గత ప్రభుత్వం ఇచ్చిన ఉచిత విద్యుత్‌ను దూరం చేసిన విద్యుత్ సంస్థలు పేద, మదహ్యా తరగతి వర్గాలపై అదనపు భారం మోపడం బాధాకరమని సోషల్ మీడియాలో నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ప్రస్తుతం వసూలు చేస్తున్న రూ.6,072.86 కోట్లకే ప్రజలపై ఇంత భారీగా చార్జీల భారం పడుతుంటే వచ్చే నెల నుంచి విద్యుత్ వినియోగదారుల నుండి రూ.9,412.50 కోట్ల చార్జీల వసూలుకు డిస్కమ్‌లు సిద్ధమవుతున్నాయి అన్న సమాచారం మరింత ఆందోళన పెంచుతొంది..

అధికారంలోకి రాకముందు విద్యుత్తు ఛార్జీలు పెంచబోమని చెప్పిన టిడిపి కూటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకోపోగా ప్రజలపై భారాలు వేసి బాదుడు ప్రారంభించింది. దీంతో ఈనెల విద్యుత్తు బిల్లులు గతం కంటే అధికంగా రావడంతో వినియోగదారులు లబోదిబోమంటున్నారు. నష్టాల పేరిట 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అదనపు సర్దుబాటు ఛార్జీలను 15 నెలల పాటు వసూలు చేసేందు డిస్కంలకు ఎపి విద్యుత్ నియంత్రణ మండలి ఇటీవల అనుమతులిచ్చింది. దీంతో 2026 జనవరి వరకూ విద్యుత్ ఛార్జీలతోపాటు అదనపు బాదుడు తప్పదు అని తెలుస్తోంది.ఎన్నికలలో గెలవటానికి ఇస్తున్న వాగ్దానాల అమలు పట్ల అధికారం చేపట్టాక ఆ చిత్తశుద్ధి వుండడం లేదు.ఎన్నికల ముందు సామాన్య ఓటరును ఆకట్టుకునేలా వాగ్దానాలు ఇబ్బడిముబ్బడిగా చేసి అధికారం వచ్చాక సామాన్యునిపై మోయలేని భారం మోపటం అధికారం చేపట్టిన రాజకీయ పార్టీలకు ఆనవాయితీగా మారిపోయింది. ప్రతి పక్షంలో ఉండి పలికిన చిలక పలుకులు, సూక్తి ముక్తావళి అధికార పక్షంగా మారాక జి వోల పేరుతో జీరోగా మారిపోయాయి. ఓ వైపు నిత్యావసరాల ధరలు, ఎన్నో కొత్త రకాల పన్నులు చాలవు అని విద్యుత్తు చార్జీలు భారీగా పెంచి ఈ నెల నుండి కొత్త టారీఫ్ లు అమలు అవుతాయని చెప్పటం సామాన్యులకు షాక్ ఇచ్చినట్లే అని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం దాదాపు 195 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరుగుతోంది. డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా చేయలేక రాష్ట్రవ్యాప్తంగా సగటున 2 నుంచి 3 గంటల పాటు కోత విధిస్తున్నారు. వాడకం ఎక్కువగా ఉండే ఉదయం, సాయంత్రం, రాత్రి వేళల్లో అనధికారికంగా కోతలు అమలు చేస్తున్నారు.విటికి అదనంగా విద్యుత్ చార్జీలు పెంచదం, సర్ చార్జీలు విధించడం సరి కాదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఈ ఏడాది జనవరి వరకు 15,29,017 ఎస్సీ కుటుంబాలకు ఉచిత విద్యుత్తుతో రూ.2,361.95 కోట్ల మేర లబ్ధి చేకూరగా 4,57,586 ఎస్టీ కుటుంబాలకు రూ.483.95 కోట్ల మేర ప్రయోజనం కలిగింది. మొత్తం 19,86,603 ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ.2,845.90 కోట్ల మేర ఉచిత విద్యుత్తు ద్వారా మేలు చేశారు. అయితే ఈ ప్రయోజనాలను కొనసాగించకుండా ప్రజలపై అదనపు భారం మోపడం బాధాకరమన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతొంది.

డిసెంబర్ నెల వినియోగం నుంచి అంటే జనవరి మొదటి వారం నుంచి వచ్చే విద్యుత్ బిల్లుల్లో ఈ చార్జీలను ప్రభుత్వం వసూలు చేయనుంది. అసలే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలు ఆకాశన్నంటుతుంటే దానికి తోడు విద్యుత్ చార్జీల బాదుడుతో సామాన్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

సి. హెచ్. ప్రతాప్,
ఎం ఎ జర్నలిజం

# శ్రీశైలం జల విద్యుత్ కేంద్రంలో వాటర్ లీక్.. ఆపకపోతే ఫ్లోర్ శ్లాబ్ పడిపోయే ప్రమాదం

- మొదటి పేజీ తరువాయి

పర్యవేక్షించారు. పంప్ మోడ్ టర్బైన్ వేగంగా తిరగడం వల్లే నీళ్లు లీకవుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ వాటర్ లీకేజీని నిలువరించకపోతే ఫ్లోర్ శ్లాబ్ పడిపోయే ప్రమాదం లేకపోలేదు.

ఈ వాటర్ లీకేజీకి సంబంధించి ప్లాంట్ అధికారులు ఇప్పటికే రిపోర్ట్ తయారు చేశారు. ఈ ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం 24 ఏళ్ల క్రితం నిర్మించారు. వాస్తవానికి 2024, సెప్టెంబర్ 18 నుంచే ఈ లీకేజీ సమస్య మొదలైంది. ఆరోజు ఫస్ట్ టైం కొంచెం కొంచెంగా నీటి లీకేజీ మొదలైంది. పంపు మోడ్ విధానంలో శ్రీశైలం డ్యాంలోకి నీటిని మళ్లించి, నెల రోజులుగా నిర్విరామంగా విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది.ఈ క్రమంలోనే పంపు మోడ్ లో టర్బైన్ వేగంగా తిరుగుతూ ఉండటంతో ఆ లీకేజీ మరింత పెరిగి ధారలా నీళ్లు కారసాగాయి. టర్బైన్ లో ఉన్న నీళ్లను పూర్తిగా తొలగించి.. పెన్ స్టాక్ గేట్లను మూసి వేస్తే తప్ప లీకేజీ ప్రాంతాన్ని గుర్తించే పరిస్థితి లేకపోవడంతో ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. తక్షణమే ఈ వాటర్ లీకేజీపై రిపోర్ట్ రెడీ చేయాలని హైదరాబాద్ విద్యుత్ సౌధ నుంచి ఆదేశాలు రావడంతో అధికారులు ఆ పనిలో తలమునకలై ఉన్నారు. ఈ వాటర్ లీకేజీపై నిపుణులతో చర్చించి పరిష్కారం దిశగా ఉన్నతాధికారులు ఆలోచన చేస్తున్నారు.

# ప్రకాశం జిల్లా ఎస్పీకి డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు లేఖ

**పెన్ పవర్ డెస్క్:** ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ దర్యాప్తు అధికారిగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ కేసులో కామేపల్లి తులసిబాబు అనే వ్యక్తికి పోలీసులు నోటీసులు పంపారు. విచారణకు హాజరు కావాలని ఆ నోటీసుల్లో స్పష్టం చేశారు. ఈ క్రమంలో, రఘురామకృష్ణరాజు నేడు ఎస్పీ దామోదర్ కు లేఖ రాశారు. విచారణ సమయంలో తులసిబాబును గుర్తించేందుకు తాను హాజరవుతానని రఘురామ తన లేఖలో పేర్కొన్నారు.

**తులసిబాబు ఎవరంటే...**

గత ప్రభుత్వ హయాంలో, రఘురామను రాజద్రోహం నేరం కింద అరెస్ట్ చేసి, చిత్రహింసలు పెట్టడం సంచలనం సృష్టించింది. సీఐడీ కార్యాలయంలో ముసుగు వేసుకుని వచ్చిన కొందరు వ్యక్తులు ఆయనపై దాడి చేశారు. రఘురామ గుండెలపై కూర్చున్నది బయటి వ్యక్తి అని, అతడిని తులసిబాబు అనే వ్యక్తిగా గుర్తించిన పోలీసులు అతడికి నోటీసులు పంపారు. తులసిబాబుది గుడివాడ అని తెలుస్తోంది. అరెస్ట్ చేసేనాటికి రఘురామ గుండెకు స్టెంట్ వేసి ఉన్నారు. దాంతో, తన గుండెలపై ఓ వ్యక్తి కూర్చోవడంతో బాధతో విలవిల్లాడిపోయానని రఘురామ పలు సందర్భాల్లో చెప్పారు.తులసిబాబు... ఈ కేసులో నిందితుడిగా ఉన్న రిటైర్డ్ సీఐడీ అదనపు ఎస్పీ విజయపాల్ కు సన్నిహితుడిగా భావిస్తున్నారు. ఇటీవల పోలీసులు విజయపాల్ ను అరెస్ట్ చేసి విచారించారు. విచారణ సమయంలో విజయలపాల్ ఇచ్చిన సమాచారం ఆధారంగానే తులసిబాబుకు నోటీసులు పంపినట్టు తెలుస్తోంది.

# అమెరికాలో జనాలపైకి దూసుకెళ్లిన వాహనం... 10 మంది మృతి

- మొదటి పేజీ తరువాయి

జరిగింది. నగర మేయర్ ఈ ఘటనను ఉగ్ర దాడిగా పేర్కొన్నారు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం... ఓ వ్యక్తి పికప్ ట్రక్కును వేగంగా నడుపుకుంటూ వచ్చి ఒక్కసారిగా కిందికి దూకేశాడు. ఆ ట్రక్కు ప్రజలపైకి దూసుకెళ్లింది. ట్రక్కు నుంచి దూకిన వ్యక్తి కాల్పులు ప్రారంభించాడు. అక్కడున్న పోలీసులు కూడా వెంటనే కాల్పులు జరిపారు. న్యూ ఆర్లియన్స్ లోని ఫ్రెంచ్ క్వార్టర్ ప్రఖ్యాత పర్యాటక స్థలంగా పేరుగాంచింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న స్థానిక పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# ముగిసిన పేర్ని నాని భార్య జయసుధ పోలీసు విచారణ

- మొదటి పేజీ తరువాయి

పేర్ని జయసుధ పోలీ సు విచారణకు హాజరయ్యారు. విచారణకు హాజరు కావాలంటూ. ఈ కేసులో ఏ1గా ఉన్న జయసుధకు నిన్న పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈ మధ్యాహ్నం (జనవరి 1 మధ్యాహ్నం 2 గంటలకు) విచారణకు హాజరు కావాలంటూ నోటీసుల్లో పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో ఆమె మచిలీపట్నం పీఎస్ లో విచారణకు హాజరయ్యారు. మచిలీపట్నం మేయర్ కారులో తన న్యాయవాదులతో కలిసి ఆమె పీఎస్ కు వెళ్లారు. ఆర్ పేట సీఐ ఏసుబాబు ఆమెను విచారించారు. దాదాపు 2 గంటల సేపు విచాణ కొనసాగింది. విచారణకు ఆమె తరపు న్యాయవాదులను పోలీసులు అనుమతించ లేదు.గోడౌన్ లో స్టాక్ తగ్గడానికి గల కారణాలేమిటి? బియ్యం గోడౌన్ నుంచి బయటకు ఎలా వెళ్లింది? అని జయసుధను పోలీసులు ప్రశ్నించారు. వేయింగ్ మిషన్ల వల్లే స్టాక్ లో తేడా వచ్చిందని... తాము బాధ్యతగా రూ. 1.70 కోట్ల జరిమానాను చెల్లించామని జయసుధ తెలిపారు. అయితే... ఎంవోయూ ప్రకారం స్టాక్ లో తేడా వస్తే జరిమానా విధించడంతో పాటు క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఉందని పోలీసులు తెలిపారు.

# చంద్రబాబు రాకతో తెలంగాణలో మద్యం అమ్మకాలపై ఎఫెక్ట్

- మొదటి పేజీ తరువాయి

తలపించే వైన్ షాపుల గిరాకీ దాదాపు పడిపోయింది. దీనికి కారణం ఏపీ ప్రభుత్వం అక్టోబర్ లో కొత్త మద్యం పాలసీ తేవడం. అప్పటి నుంచే క్రమంగా మన బార్డర్ షాపులపై ఎఫెక్ట్ మొదలైంది. రెండు వారాల క్రితం11 లిక్కర్ కంపెనీలు మద్యం ధరలను తగ్గించాయి. ఉదాహరణకు మ్యాన్షన్ హౌస్ బ్రాండ్ క్వార్టర్ ధర 2019లో రూ.110 ఉండగా, తర్వాత ఒకేసారి రూ.300కు పెంచారు. దీనిపై విమర్శలు రావడంతో రూ.220కి తగ్గించారు. ప్రభుత్వం మారిన తర్వాత ఇటీవల క్వార్టర్ ధర రూ.220 నుంచి రూ.190కి తగ్గింది. ఇందులో హాఫ్ బాటిల్ ధర రూ.440 ఉండగా రూ.380కి, ఫుల్ బాటిల్ ధర రూ.870 నుంచి రూ.760కి తగ్గింది. రాయల్ చాలెంజ్ సెలెక్ట్ గోల్డ్ విస్కీ క్వార్టర్ ధర రూ.230 నుంచి రూ.210కి తగ్గింది. ఫుల్ బాటిల్ ధర రూ.920 నుంచి రూ.840కి తగ్గింది. యాంటిక్విటీ విస్కీ ఫుల్ బాటిల్ ధర రూ.1,600 నుంచి రూ.1,400కు తగ్గింది. ఇలా ఏపీలో బ్రాండెడ్ మద్యం రెండు నెలలుగా అందుబాటులోకి రావడం, తెలంగాణతో పోలిస్తే ధరలో కూడా పెద్దగా తేడా లేకపోవడం, కొన్ని బ్రాండ్లు మనకంటే అక్కడే తక్కువ ధరకు దొరుకుతుండడంతో ఇక్కడ సేల్స్ తగ్గిపోయాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అత్యధికంగా అమ్ముడయ్యే బ్రాందీ క్వార్టర్ బాటిల్ రూ.130 ఉండగా, ఇదే బ్రాండ్ ఏపీలో రూ.120కే అమ్ముతున్నారు. ఇక చీప్ లిక్కర్ ను రూ.99కే క్వార్టర్ బాటిల్ ను కూడా అందుబాటులోకి తెచ్చారు. దీంతో గతేడాది వరకు ఎప్పుడూ జాతరను తలపించేలా ఉండే ఎర్రుపాలెం వైన్ షాప్ దగ్గర ప్రస్తుతం రష్ బాగా తగ్గిపోయిందని ఎక్సైజ్ ఆఫీసర్లే ఆఫ్ ది రికార్డుగా చెప్తున్నారు.

**ఈ ఏడాది రూ. 200 కోట్ల మేరకు తగ్గిన సేల్స్**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గతేడాది డిసెంబర్ నెలలో రూ.264 కోట్ల మద్యం అమ్మకాలు జరగ్గా, ఈ ఏడాది డిసెంబర్ లో రూ.228 కోట్ల మద్యం సేల్ అయినట్టు సమాచారం. లిక్కర్ సేల్స్ లో ఒక్క ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే రూ.36 కోట్ల తగ్గుదల కనిపిస్తుండగా, మిగిలిన ఉమ్మడి నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాలు కలిపి దాదాపు రూ.150 కోట్ల నుంచి రూ.200 కోట్ల వరకు అమ్మకాలు తగ్గినట్టు తెలుస్తోంది. అయితే సేల్స్ తగ్గడంపై ఏపీ ప్రభావం ఉందని ఎక్సైజ్ డిపార్ట్ మెంట్ అధికారులు అనధికారికంగా అంగీకరిస్తున్నా, అధికారికంగా మాత్రం దీనిపై స్పందించడం లేదు. అయితే, వైన్ షాపుల లైసెన్స్ లు దక్కించుకున్న వారు గతేడాది డిసెంబర్ నుంచి అమ్మకాలు ప్రారంభించారని, అందుకే గతేడాది డిసెంబర్ లో ఎక్కువ స్టాక్ తీసుకోవడం వల్ల ఈ సారి అమ్మకాలు తగ్గినట్టుగా కనిపిస్తోందని చెప్పుకొస్తున్నారు.

### 2025లో కేంద్ర కేబినెట్ తొలి సమావేశం...

# రైతుల కోసం కీలక నిర్ణయాలు!

- మొదటి పేజీ తరువాయి

యోజనను మరింతగా మెరుగుపరచాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించిందని తెలిపారు. ఫసల్ బీమా యోజనకు కేటాయింపులను రూ.69,515 కోట్లకు పెంచుతూ కేబినెట్ ఆమోదం తెలిపిందని వెల్లడించారు. అలాగే 50 కిలోల డీఏపీ ఎరువుల బస్తాను రూ.1,350 చొప్పున రైతులకు అందించేందుకు రూ.3,850 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని పొడిగిస్తున్నట్లు కేంద్రమంత్రి వివరించారు.కేంద్ర కేబినెట్ నిర్ణయాలపై ప్రధాని నరేంద్రమోదీ హర్షం వ్యక్తం చేస్తూ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. రైతుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉన్నామన్నారు. దేశానికి అన్నం పెట్టేందుకు శ్రమించే రైతన్నను చూసి గర్విస్తున్నామని పేర్కొన్నారు. 2025లో జరిగిన తొలి కేబినెట్ సమావేశాన్ని రైతుల శ్రేయస్సు కోసమే అంకితం చేశామని తెలిపారు. రైతుల విషయంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు.

# పిఠాపురానికి పవన్ కల్యాణ్ ఏం చేశారంటే..!

**పెన్ పవర్ డెస్క్:** ప్రగతి, పారదర్శకత, సుస్థిరత, జవాబుదారీతనం నాలుగు స్తంభాలుగా ప్రజలు ఎన్నుకున్న మంచి ప్రభుత్వంలో పిఠాపురం ఎమ్మెల్యేగా, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ, పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖా మంత్రిగా పవన్ కల్యాణ్ నేతృత్వంలో గత ఆరున్నర నెలల్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను 'సమగ్ర అభివృద్ధి నివేదిక-2024' పేరిట విడుదల చేశారు.

ఈ మేరకు పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆరున్నర నెలల్లో తాను ఏం చేశాననే వివరాలను డిప్యూటీ సీఎం షేర్ చేశారు. ఇందులో భాగంగా రూ. 2 కోట్ల అంచనా వ్యయంతో పేదల పెళ్లిళ్ల కోసం టీటీడీ కళ్యాణ మండపం, రూ. 72 లక్షలతో గొల్లప్రోలులో తాగునీటి సౌకర్యం, 32 స్కూళ్లకు క్రీడా కిట్ల పంపిణీ, సీహెచ్ సీని 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్, పాఠశాలలు, కాలేజీల్లో ఆర్‌ఓ ప్లాంట్లు సహా మరికొన్ని అభివృద్ధి పనులు చేసినట్లు చెప్పారు. అలాగే డిప్యూటీ సీఎంగా రాష్ట్రానికి తానేం చేశాననే వివరాలను కూడా పవన్ పంచుకున్నారు.

# దావోస్ సదస్సుకు హాజరుకానున్న ఏపీ సీఎం చంద్రబాబు, నారా లోకేశ్

- మొదటి పేజీ తరువాయి

చంద్రబాబు భావిస్తున్నారు. ఇందుకోసం 'షేపింగ్ ద ఇంటెలిజెంట్ ఏజ్' థీమ్ తో ఏపీ బృందం దావోస్ లో ప్రదర్శన ఏర్పాటు చేయనుంది. దావోస్ పర్యటన కోసం చంద్రబాబు బృందం ఈ నెల 19న రాష్ట్రం నుంచి బయల్దేరనుంది. సీఎం వెంట పరిశ్రమలు, ఏపీ ఆర్థికాభివృద్ధి బోర్డు అధికారులు కూడా దావోస్ పర్యటనకు వెళ్లనున్నారు. ఈ సదస్సులో పాల్గొనే దిగ్గజ పారిశ్రామిక సంస్థలకు ఏపీలో అందుబాటులో ఉన్న వనరులు, పెట్టుబడులకు గల అవకాశాలను సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ వివరించనున్నారు. ఏపీలో టెక్నికల్ అడ్మినిస్ట్రేషన్, రెన్యూవబుల్ ఎనర్జీ తదితర అంశాలపై వివరించనున్నారు. రాష్ట్రంలో స్మార్ట్ సిటీలు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల గురించి అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులకు పరిచయం చేయనున్నారు.

# హ్యాట్సాఫ్ తెలంగాణ పోలీస్

- మొదటి పేజీ తరువాయి

సేకరించిన తెలంగాణ పోలీసులు.. రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ విధించారు. పార్టీ ఏదైనా సరే.. రాత్రి 12 గంటల 30 నిమిషాలకు ముగించాలని గట్టిగా ఆర్డర్స్ వేశారు. దీంతో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అన్ని న్యూ ఇయర్ వేడుకలు 12 గంటల 30 నిమిషాలకు క్లోజ్ అయ్యాయి.. దీంతో పార్టీలకు హాజరైన వారు అర్ధరాత్రి ఒంటి గంటకే ఇళ్ల చేరారు. ఇదే సమయంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కఠినంగా అమలు చేశారు. వారం ముందు నుంచే కఠిన నిబంధనలు అని స్పష్టం చేయటంతో.. పార్టీల్లో మందు కొట్టిన వారు వాహనాలు నడపటానికి భయపడ్డారు. ఇదే సమయంలో అన్ని ఫ్లై ఓవర్లు మూసివేయటంతో యాక్సిడెంట్స్ అస్సలు లేవు.

ఎక్కడెక్కడ మాస్ గేదరింగ్.. పబ్లిక్ న్యూసెన్స్ జరిగే అవకాశం ఉందో.. ఆయా ప్రాంతాల్లో ముందస్తుగానే పోలీసులు మోహరించారు. భద్రత పెంచారు. దీంతో ఆకతాయిలు ఎవరూ అల్లరి చేయటానికి వీల్లేకుండా సైలెంట్ అయ్యారు. హైదరాబాద్ సిటీ వ్యాప్తంగా పోలీసులు మోహరించటంతో.. ఆకతాయిల చేష్టలకు అవకాశం లేకుండా పోయింది. తాగి బండ్లపై వేగంగా వెళ్లే వారు స్లో అయ్యారు.. అడ్డదిడ్డంగా ర్యాష్ డ్రైవింగ్ చేసే కుర్రోళ్లు కంట్రోల్ అయ్యారు. దీంతో యాక్సిడెంట్స్ లేవు.. అరుపులు లేవు.. అంతా ప్రశాంతంగా జరిగింది.

గతంలో ఎప్పుడూ లేని విధంగా.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జీరో క్రైం రేటుతో.. జీరో యాక్సిడెంట్స్ తో 2025 న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ జరగటం.. పోలీసుల పనితీరుకు హ్యాట్సాఫ్ అంటున్నారు జనం..

### ఏపీలో మూడు రోజుల పాటు

# వాలంటీర్ల నిరసన

- మొదటి పేజీ తరువాయి

డిమాండ్ చేశారు.

నిరసన కార్యక్రమాల్లో భాగంగా జనవరి 2వ తేదీన గ్రామ, వార్డు సచివాలయం అడ్మిన్ లకు వాలంటీర్లు వినతి పత్రాలను అందజేయనున్నారు. 3వ తేదీన జిల్లా కేంద్రాల్లో మోకాళ్ల మీద కూర్చొని భిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బ్యాక్ వాక్ చేస్తున్నారని గుర్తు చేస్తూ 4వ తేదీన బ్యాక్ టు వాక్ పేరుతో వాలంటీర్లు వెనుకకు నడుస్తూ నిరసన కార్యక్రమాలను చేపట్టనున్నట్టు ఈశ్వరయ్య తెలిపారు.

## పెన్ పవర్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన జనసేన నాయకులు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 1:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనపల్లి పంచాయతీ కేంద్రంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు మాదల సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రశ్నించటం మన హక్కు నినాదంతో వెలువడుతున్న పెన్ పవర్ పత్రిక 2025వ సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా వార్తలు రాస్తున్న పెన్ పవర్ పత్రిక యొక్క క్యాలెండర్ను ఆవిష్కరించటం ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు జల్లి వెంకటేష్, కూడా మహేష్ పెన్ పవర్ రిపోర్టర్ మాదిరి చంటిబాబు పాల్గొన్నారు.



పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

## కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధికారులు

**కురుపాం/ పార్వతీపురం, పెన్ పవర్, జనవరి 01:** ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా లోని పలువురు అధికారులు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ను బుధవారం క్యాంపు కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక, సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, కెఆర్ఆర్సీ ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మచంద్రారెడ్డి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎల్.రమేష్, డ్వామా, డీఆర్డీఏ, ఐసీడిఎస్ పీడీలు కె.రామచంద్రరావు, వై.సత్యంనాయుడు, ఎం.ఎన్.రాణి, వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్య శాఖల అధికారులు కె.రాబర్ట్ పాల్, డా.ఎస్.మన్మధరావు, వి.తిరుపతయ్య, పీఆర్, ఆర్.డబ్ల్యూ.ఎస్, ఇరిగేషన్ ఇంజినీరింగ్ అధికారులు వి.వి.నగేష్ బాబు, ఒ.ప్రభాకర రావు, ఆర్.అప్పల నాయుడు,వైద్యఆరోగ్య శాఖాధికారులు



డా. విజయపార్వతి, డా. ఎం.వినోద్ కుమార్, డా.టి.జగన్మోహనరావు, జిల్లా విద్యా శాఖాధికారి డా. ఎన్.తిరుపతి నాయుడు, ఇతర జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు ఘనంగా





**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, జనవరి 01 :**విశాఖపట్నం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ 2025 నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా భారీ కేకును కట్ చేసి పంచి పెట్టారు.ఈ వేడుక ల్లో నగర మేయర్ గొలగని హరి వెంకట్ కుమా రి, శాసనమండలి సభ్యురాలు వరుదు కళ్యాణి, మాజీ శాసనసభ్యులు అన్నాంరెడ్డి అదీప్ రాజ్, డిప్యూటీ మేయర్లు జియ్యని శ్రీధర్ , కట్టుమూరి సతీష్ , పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొద్దేటి ప్రసాద్ , పార్టీ నాయకులు జహీర్ అహ్మద్, గండి రవి, మొల్లి అప్పారావు , నడింపల్లి కృష్ణంరాజు, దొడ్డి కిరణ్ , పెడాడ రమణి కుమారి, కార్పొరేటర్లు బాణాల శ్రీనివాసరావు, నెక్కెల లక్ష్మి, తోట పద్మావతి, పీ.వీ సురేష్, బిపిన్ కుమార్ జై, గుండాపు నాగేశ్వరరావు, బల్ల లక్ష్మణ, ముర్రు వాణి, కొండబాబు, కెల్లా సునీత సత్యనారాయణ, పద్మా రెడ్డి, రెయ్యి వెంకట రమణ , కో ఆప్షన్ సభ్యులు ఎండి షరీఫ్, సేనపతి అప్పారావు , పార్టీ నాయకులు అల్లంపల్లి రాజాబాబు, రామన్నపాత్రుడు, దేవరకొండ, మార్కండేయు లు, పెంద్ర అప్పన్న, బి.శివ రామ కృష్ణ , పోతిన హనుమంతు, పళ్ళ దుర్గ , జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ వార్డులు మరియు మండల అధ్యక్షులు , పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు.





- **ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ప్రభుత్వ పథకాలు పక్కగా అమలు చేయడానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ ఆకాంక్షించారు.**

**పాడేరు,పెన్ పవర్ జనవరి 1** 2025 నూతన సంవత్సరంలోకి అడిగిడుతున్న తరుణంలో పలువురు ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలెక్టర్ చాంబర్ లో కలిసారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, ప్రభుత్వ పథకాలు పక్కాగా అమలు చేయడానికి సహకరించాలని కోరారు. నూతన సంవత్సరంలో నూతన ఉత్సాహంతో గిరి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి పునరంకితం కావాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతి నేపధ్యంలో సంతాప దినాలు కొనసాగుతున్నందున ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పూల దానడలు,బొకేలు,శాలువలు లేకుండా సాధారణ పద్ధతిలో కలెక్టర్ ను కలసిన వారిలో సంయుక్త కలెక్టర్ డా.ఎంజే అభిషేక్ గౌడ,ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్,సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, శాసన సభ్యులు రెగం మత్స్యలింగం,మాజీ శాసన సభ్యులు గిడ్డి ఈశ్వరి,

కే.భాగ్యలక్ష్మి దంపతులు, పలువురు జిల్లా అధికారులు, సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు .





## కురుపాంలో మొదలైన ఫ్లెక్సీ రగడ...

### కటౌట్ చూసి జడకూడదు...అంటున్న వైఎస్సార్సీపీ శ్రేణులు...

**కురుపాం, పెన్ పవర్, జనవరి -1**దశాబ్దాలుగా కురుపాం రాజకీయాలు ఎప్పుడూ హుందాగా నడుస్తూ వచ్చాయి. గత రెండు ధఫాల ( 2019,2024) ఎన్నికల సమయంలో చిన్న చిన్న సంఘటన లు చోటు చేసుకున్నప్పటికీ ఎలాంటి విద్వేషాలు చోటు చేసుకోలేదు. ఇటీవల వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు, మరియు క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ మెయిన్ రోడ్డు లో సర్పంచ్ సుజాత ,ఎంపీపీ శెట్టి పద్మావతి ,జడ్పీటీసీ సుజాత ,జడ్పీ కోఆప్షన్ మెంబర్ షేక్ నిషార్ ,ఉపసర్పంచ్ షేక్ ఆదిల్ ,శెట్టి నాగేశ్వరరావు తదితరులు ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. అలాగే ధూళి కేశ్వర స్వామి ఆలయం, ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఎంపీటీసీ బంగారు నాయుడు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లను గుర్తు తెలియని వ్యక్తులు కత్తిరించీ ధ్వంసం చేశారు. దీని పై వైసీపీ నాయకులు ,ఎంపీపీ శెట్టి పద్మావతి ,సర్పంచ్ సుజాత, జడ్పీటీసీ సుజాత మాట్లాడుతూ ప్రజల్లోకి వెళ్లడానికి ధైర్యం సరిపోని వాళ్లు...ఇలా ధైర్యంగా ప్రజల్లో ఉండే





మా ఫ్లెక్సీలను చించేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కటౌట్ లు చూసి ఇంత భయపడతారా..? కాలం ఎల్లకాలం ఒకేలా ఉండదు. ఈ పిరికిపంద చర్యలకు పాల్పడింది ఎవరో... అన్నీ మాకు తెలుసనీ గత ఐదేళ్లు తాము రాజకీయాలను చాలా హుందాగా నిర్వహించామని ఇలాంటి దిగజారుడు చర్యలకు ఏనాడూ పూనుకోలేదని అన్నారు. రాజకీయ ప్రత్యర్థుల పట్ల అమర్యాదగా ఏనాడూ ప్రవర్తించలేదు. ఎన్నికల్లో పార్టీ ఓడిపోయినా ఈరోజుకి ప్రజల్లో తలెత్తుకుని ధైర్యంగా తిరుగుతున్నామంటే ఆ హుందాతనమే కారణం అన్నారు. ఫ్లెక్సీలను, అభివృద్ధి పనుల శిలా ఫలకాలనీ ధ్వంసం, చించేయగలరేమో కానీ మేము చేసిన మంచిని చెరిపేయలేరని సరైన సమయంలో దీనికి మూల్యం చెల్లించకతప్పదని హెచ్చరించారు. పూర్తి ఆధారాలు తో ఎస్పీ కి ఫిర్యాదు చేయనున్నామని తెలిపారు. ప్రశాంతంగా ఉన్న కురుపాం లో ప్రతిపక్ష వైసీపీ ,అధికార తెలుగుదేశం పార్టీల మధ్య నెలకొన్న ఫ్లెక్సీ చించివేత రగడ ఎక్కడ కు దారితీస్తుందోననీ కురుపాం ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నిరుద్యోగులకు కొత్త సంవత్సరం స్వర్ణ యుగమే

- కూటమి లక్ష్యం విప్ వేపాడ



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం, జనవరి01 :**నిరుద్యోగులకు 2025 స్వర్ణ యుగం కావాలనే దే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని విప్ వేపాడ చిరంజీవి రావు అన్నారు బుధవారం జిల్లా తెలు గుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరు ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో 15 నుంచి 20 లక్షల మంది నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. చంద్ర బాబు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేప ట్టిన తర్వాత మొదటి సంతకం డీఎస్సీ పై పెట్టా రు ఎస్ సి వర్గీకరణ వలన డీఎస్సీ నోటిఫికేషన్ రావడానికి ఆలస్యం అవుతుంది అని తెలిపారు జనవరి చివరలో కానీ, ఫిబ్రవరి మొదటిలో కాని డీఎస్సీ నోటిఫికేషన్ వస్తుంది.రానున్న జూన్ నెలకు ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి విధుల లోకి పంపించాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఉంది అని అన్నారు గత ఐదు సంవత్సరాలలో కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేయడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైంది అని చెప్పారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత కానిస్టేబుల్ పోస్టు ల భర్తీని వేగవంతం చేసింది.2025 లో ఏపీపీఎ స్సీ ద్వారా ప్రతి నెలలో పరీక్షలు నిర్వహించాల ని ప్రణాళికలు సిద్ధం చేశారు అని చెప్పారు.

ఇప్పటికే ఏపీపీఎస్సీ ద్వారా సుమారు 20 నోటి ఫికేషన్లు వచ్చాయి. జాబ్ క్యాలెండర్ ఇస్తామని ఎన్నికలకు ముందు చెప్పాము. కూటమి ప్రభు త్వం జాబ్ క్యాలెండర్ కోసం ఒక ప్రణాళిక ను సిద్ధం చేసిందని అన్నారు రాష్ట్రంలో 820 ఉద్యోగాల భర్తీకి ఆర్థిక శాఖ క్లియరెన్స్ ఇచ్చిం దని తెలిపారు ఈ ఏడాది లో సమయం వృధా చేయకుండా నిరుద్యోగులకు చదువుకుంటే ఏదో ఒక ప్రభుత్వ ఉద్యోగంలో స్థిరపడతారు అని చెప్పారు, ఉపాధ్యాలులలో నాణ్యత ను పెం చాలని లక్ష్యంతో మంత్రి లోకేష్ ముందుకు వెళ్తున్నారు.ఉపాధ్యాయులపై యాప్ ల భారా న్ని తగ్గిస్తున్నారు.గత వైసీపీ ప్రభుత్వం ఉపా ధ్యాయుల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని ఎద్దేవా చేశారు,ఉపాధ్యాయుల సమ స్యలు పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.త్వరలో ఉపాధ్యాయుల పదోన్న తులు, బదిలీలు ప్రక్రియ పారదర్శకంగా జరగ నుంది. నారా లోకేష్ విద్యా శాఖ మంత్రి అయిన తర్వాత విద్యా విధానంలో అనేక మార్పులు తీసుకొస్తున్నారు అని పేర్కొన్నారు. కూటమి ఉద్యోగ అనుకూల ప్రభుత్వమని అన్నారు.

## గండి బాబ్జి కి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి శ్రేణులు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 01 :**నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జిని జిల్లా టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు కలిసి పుష్ప గుచ్చాలు ఇచ్చి సా లువాలు కప్పి మిఠాయిలు తినిపించి శుభాకాం క్షలు తెలిపారు ఉత్తర నియోజకవర్గం టిడిపి నాయకులు వెల్లకి భరత్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు శుభాకాం క్షలు తెలిపినవారిలో ఉన్నారు

## వృద్ధులకు ఆర్థిక సాయం చేసిన ఉపాధ్యాయుడు

యువకులకు వాలీబాల్ కిట్ వితరణ





**చింతపల్లి,పెన్ పవర్,జనవరి 1:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం ఎర్నా పల్లి గ్రామంలో ఉపాధ్యాయుడు పాడి కృష్ణ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని యువకులకు వాలీబాల్ కిట్టును అందించారు. అలాగే గ్రామంలో ఉన్న వృద్ధులకు తన సొంత నిధులతో ఆర్థిక సహాయం చేశారు. వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు అయిన పాడి కృష్ణ తన సొంత నిధులతో అనేక సేవా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.వృద్ధులకు వితంతులకు,వికలాంగులకు ఆయన ఆర్థిక సహాయం అందిస్తూ ఉంటారు.

# మురళీ నగర్ రామాలయంను సందర్శించిన విశాఖ సీ.పీ







**విశాఖ ఉత్తరం,పెన్ పవర్, జనవరి 01 :**మురళీ నగర్ సీతా రామాలయంను నగర పోలీస్ కమీషనర్ శంఖబ్రత బాగ్చి బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆలయ అధ్య క్షులు టి నారాయణ రెడ్డి,ఆలయ ప్రధాన కార్య దర్శి సనపల వరప్రసాద్,కమిటీ సభ్యులు ఆలయ అర్చకులు అయాలూరి రామశాస్త్రి అయనకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం సాయి బాబా శివాలయం రామాల యం లలితా దేవాలయం ను దర్శించుకున్నా రు. ఆలయ పండితులచే వేద ఆశీర్వచనం ఇచ్చి ప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భం గా ఆలయంలో నూతన సంవత్సర సాయిబాబా క్యాలెండరు ఆవిష్కరించారు.ప్రతి ఒక్కరు ఆ ధ్యాత్మిక చింతనతో మెల్లగాలన్నారు. కుటుం బంతో అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలం టే దేవుని అస్సిసులు అవసరమన్నారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు మేలు చేయాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ రోజుకి ఏదో ఒక మంచి పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కోశాధికారి పెంటకోట శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు ఎస్ఎంకే మోహన్ ఆనంద్ సీతన సత్యనారాయణ విజ యలక్ష్మి ఇతర సభ్యులు భక్తులు పాల్గొన్నారు

# ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు..





- తమ అభిమాన నాయకులకు శుభాకాంక్షలు తెలిపేందుకు బారులు తీరిన అభిమానులు...
- గుమ్మలక్ష్మీపురం లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే టి. జగదీశ్వరి కార్య కర్తలు,అభిమానుల మధ్య కేకు క ట్ చేశారు.
- కురుపాం నియోజకవర్గ కేంద్రంలో టిడిపి కార్యాయంలో అభిమానులు, కార్యకర్త లు మధ్య కేకు కట్ చేసిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి విరేష్ దేవ్ ..
- చిన్న మేరంగి లోని వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి అధ్వర్యంలో నూతన సంవత్సరం వేడుకలు..

**కురుపాం , పెన్ పవర్, జనవరి -1:**నూతన సంవత్సరం సందర్భంగా కురుపాం నియోజకవర్గ లో బుధవారం వేడుకలు ఘనంగా జరిగాయి. వివిధ పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తమ అభిమాన నాయుకులను కలిసి శుభాకాంక్షలు తెలిపేందుకు బారులు తీరారు. కురుపాం నియోజక వర్గ కేంద్రంలో టిడిపి కార్యాయం ముందు రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల విరేష్ దేవ్ కెకును కట్ చేశారు. అలాగే ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే టి. జగదీశ్వరి గుమ్మలక్ష్మీపురం లోని తన పార్టీ కార్యాలయంలో అభిమానులు, కార్యకర్త లు, నాయకుల మధ్య కేకు కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా వివిధ ప్రభుత్వ శాఖల కు చెందిన అధికారులు ఎమ్మెల్యే ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు..అలాగే మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు కు పలువురు నేతలు శు భాకాంక్షలు తెలిపారు....మాజీ కేంద్ర మంత్రి వైరి చర్ల కిషోర్ దేవ్ ను పలువురు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

చిన్నమేరంగి లో .....

జియ్యమ్మవలస మండలం చిన్నమేరంగి లోని మాజీ ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి, వైఎస్సార్సీపీ మన్యం జిల్లా అధ్యక్షులు పరీక్షిత్తు రాజు లు కార్యకర్తలు, అభిమానులు మధ్య కేకు కట్ చేసి వేడుకలు జరుపు కున్నారు.





# వృద్ధులకు, పేదలకు రగ్గులు పంపిణీ చేసిన రెవెన్యూ ఉద్యోగి దుమంతి సత్యనారాయణ





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్ జనవరి1:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దామనాపల్లి పంచాయతీ దొడ్డికొండ-2 గ్రామంలో గూడెం కొత్త వీధి మండల రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ దుమంతి సత్యనారాయణ వృద్ధులకు, పేదలకు రగ్గులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చలికాలంలో వృద్ధులు చలికి కప్పుకోవడానికి సరైన వస్త్రాలు లేక ఇబ్బంది పడతారని దీన్ని దృష్టిలో పెట్టుకునే వృద్ధులకు మరియు పేదలకు రగ్గులు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. అలాగే నూతన సంవత్సరంలో జనవరి ఒకటవ తేదీన దొడ్డి కొండ గ్రామంలో ఈ రగ్గుల పంపిణీ కార్యక్రమం చేపట్టటం ఆనందంగా ఉందని అన్నారు. 2025 వ సంవత్సరంలో అందరూ ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. మరియు అవయవ దానం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు పిల్లలను రోజు బడికి పంపించాలని కోరారు. రెవెన్యూ ఉద్యోగి ధుమంతి సత్యనారాయణ గత 12 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతి నెల కనీసం ఒకటి లేదా రెండు చోట్ల పేదలకు అన్నదానం వస్త్ర దానం చేస్తున్నారు. చదువుకునే విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు ఈయన చేస్తున్నారు.అలాగే దుమంతి సత్యనారాయణ తన శరీరాన్ని మొత్తం దానం చేశారు. పిల్లల్ని బాగా చదివిస్తే మాలాగే వారు కూడా సమాజానికి ఋణం తీర్చుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జీకే విధి వీఆర్వో వసుపరి లింగాలు, పెన్ పవర్ రిపోర్టర్ మాదిరి చంటిబాబు, మాజీ సర్పంచ్ తగ్గి లింగన్న దొర, గ్రామస్తులు వసుపరి చిరంజీవి, గెమ్మెలి సుబ్బారావు, వసుపరి పొన్నాలు, వసుపరి రమణ, జుర్ర రవి, గబులంగి అబ్బాయి దొర తదితరులు పాల్గొన్నారు.





## వందమంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 1:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనాపల్లి పంచాయతీ కేంద్రంలో నూతన సంవత్సరం సందర్భంగా దామనపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ ఆధ్వర్యంలో బి.గోవింద్, బి. జగదీష్ వారి ఆర్థిక సహాయంతో సుమారు 100 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ రామకృష్ణ మాట్లాడుతూ చలి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని చలికి వృద్ధులు ఇబ్బంది పడకుండా ఉండటం కొరకు ఈ నూతన సంవత్సర సందర్భంగా మిత్రుల సహాయంతో దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ రామకృష్ణ దంపతులు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 1:** అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రమైన పాడేరులో పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజును గూడెం కొత్త వీధి మండలం దామనాపల్లి పంచాయతీ సర్పంచ్ కుందేరి రామకృష్ణ దంపతులు ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజును సర్పంచ్ దంపతులు దుస్సాలువా కప్పి సన్మానం చేశారు.

# 72వ వార్డులో నూతన సంవత్సర వేడుకలు



**గాజువాక :పెన్ పవర్ జనవరి 01:**72వ వార్డ్ సమతా నగర్ లో యోగ మరియు రోటరీ క్లబ్ గాజువాక సమతా వారి ఆద్వర్యం లో కొత్త సంవత్సరం వేడుకలు వుడా హెచ్ఐవిసామాజిక భవనం లో ఘనంగా జరిగాయి. ముఖ్య అథిది గా 72వ వైస్సార్సిపి అధ్యక్షుడు, రోటరీ అధ్యక్షుడు సిరట్ల శ్రీనివాస్ కేక్ కట్ చేసి కార్యక్రమం ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు విక్టర్ రాజు, మన్మధ రావు, హిమంత రావు, కెప్టెన్ అప్పారావు, కిరీటం ,దుర్గారావు, రమణ మూర్తి, నాగన్న,గోపాలకృష్ణ, నర్సింగరావు, సూర్యనారాయణ, లక్షమన రావు,వెంకట రావు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్




- వెల్లువెత్తిన ఉత్సాహం,పోటెత్తిన జనసంద్రం
- ఎమ్మెల్యే ఇంటివద్ద కొత్త నూతన సంవత్సర కోలాహలం

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 01 :**నగర నలుమూలల నుంచే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చిన అభిమానులు
ఎమ్మెల్యే వంశీ కి శుభాకాంక్షలు తెలిపిన వివిధ శాఖల అధికారులు, ప్రభుత్వ సిబ్బంది,శివాజీ పాలెంలో జనసేన పార్టీ విశాఖ నగర అధ్య క్షులు, దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ నివాసం వద్ద బుధవారం ఉదయం నుంచి జనసందోహం మొదలైంది. వంశీకృష్ణకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన అభిమానుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. జిల్లా నలుమూలల నుంచి జనసేన టిడిపి బిజెపి నాయకులు, కార్యకర్తలతో పాటు సామాన్య ప్రజలు తమ అభిమాన నాయకుడు వంశీకృష్ణ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజే యడానికి బారులు తీరారు. నియోజకవర్గం అభివృద్ధికోసం అనుక్షణం తపిస్తున్న వంశి అన్నకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పాలనీ దక్షణ నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అన్నివిభాగాల ప్రభుత్వ అధికారులు, అభిమానులు వంశి అన్నను కలవాలి, అన్నతో కరచాలనం చేయాలి, అన్నతో సెల్ఫీలు దిగాలనీ గుండెలు నిండిన ఆనందంతో చూస్తున్నా తరుణంలో వంశి అన్న రానేవచ్చారు. అంతే అందరిలో ఉత్సాహం, ఉల్లాసం అభిమానం హద్దులు దాటింది..జై వంశీ నినాదాలతో వంశీ నివాసం వద్ద హెూరె త్తించారు. న్యూ ఇయర్ శు భాకాంక్షలు కార్య క్రమం ప్రారంభించిన కొద్ది సేపటికే వంశీ నివాసం అభిమానుల కోలాహలంతో కిక్కిరిసి పోయింది. మధ్యాహ్నం 3 గంటల వరకు క్షణం తీరిక లేకుండా వార్డులు,సుదూర ప్రాంతాల నుండి అభిమానులు వస్తూనే ఉన్నారు. ఫలహారాలు, పుష్పాలు, బొకేలతో వేలాదిమంది వచ్చి వంశీ కృష్ణకు శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ అధికారులు, జీవీఎంసీ అధికారులు, ఇతర శాఖ అధికారులు పూల మొక్కలు , బొకెలతో వంశీకృష్ణకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.వంశి ఓపికతో చిరునవ్వుతో అధికా రులు, అభిమానులను, కార్యకర్తలను ఆప్యా యంగా పలకరిస్తూ వారి అభిమాన చంద్రంలో పులకించిపోయారు. మరి కొంతమంది వంశీతో సెల్ఫీలు దిగుతూ, కేకులు కట్ చేయించి సందడి చేశారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడు తూ నగర ప్రజలు అభిమానులు కార్యకర్తలు చూపిస్తున్న అభిమానానికి కృతజ్ఞతలు తెలి పారు. ఈ కొత్త ఏడాది లో అందరికీ మంచి జరగాలి అన్నదే నా అభిమతమని చెప్పారు. కష్టమంటే నియోజకవర్గ ప్రజల కోసం, అభిమా నుల కోసం ఎంత దూరమైనా వస్తానన్నారు. నన్ను ప్రేమతో పలకరించిన ప్రతి ఒక్కరూ నా కుటుంబ సభ్యులైన అని చెప్పారు. వారికి ఎప్పుడు అండగా నిలబడతానని మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అధికారులు, పోలీస్ అధికారులు, వివిధ నియోజకవర్గాల ఇన్చార్జి లు, జనసేన పార్టీ శ్రేణులు , తెలుగుదే శం, బిజెపి పార్టీ ప్రముఖులు, అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## నూతన సంవత్సరంలో అందరికి మంచి జరగాలి

రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్.




**పాడేరు,పెన్ పవర్ జనవరి1.**అల్లూరి జిల్లా హుకుంపేట మండలం గడుగుపల్లి గ్రామంలో నూతన సంవత్సరం సందర్భంగా మాజీ జడ్పీటీసీ దంపతుల ఆహ్వానం మేరకు రాష్ట్ర జీసీసీ చైర్మన్,మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్బంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అందరికి నూతన సంవత్సరా శుభాకాంక్షలు తెలిపిన అనంతరం రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరికి మంచి జరగాలని ఉద్యోగ ఉపాధి అవకాశాలు రావాలని ఆర్థికంగా ఎదుగుదల ఇవ్వాలని ప్రజలు సుఖ సంతోశాలతో ఉండాలని
ప్రతి గెలుపు ఆనదించే సంవత్సరం కావాలని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు,డుంబ్రిగుడ మండల అధ్యక్షులు తుడుము సుబ్బారావు,దారెలా సర్పంచ్ పాంగి పాండురంగస్వామి, ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం,మాజీ ఎంపీపీ కొర్ర దాన్నేరావు,మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న,మాజీ సర్పంచ్ కొర్ర వాసుదేవరావు, పెల్లమల రామలింగం,అరకు అసెంబ్లీ తెలుగు యువత ఆర్గనైజషన్ సెక్రటరీ చప్పాలి శంకర్ రావు, క్లస్టర్ ఇంచార్జి రూడి త్రినాధ్,టీడీపీ నాయకులు తంగుల ధర్మరావు,రవి,దన్నయిక రమేష్,చట్టు అప్పలరాజు, తిరుపతిరావు, మహిళా నాయకులు కళావతి, ద్రౌపతి తదితరులు పాల్గొన్నారు

## కొత్త సంవత్సరంలో ప్రతీ కుటుంబానికి ఆనందం ఆర్థిక అభివృద్ధి చెందాలి.

- రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్




**పాడేరు,పెన్ పవర్ జనవరి.1** అల్లూరి జిల్లా
పాడేరు మండల కేంద్రంలో కిడారి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర గిరిజన సహకార జిసిసి సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలుపుతూ అధికారులు వివిధ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని దీవించారు. ఈ సందర్భంగా చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో అందరి కుటుంబాలలో వెలుగులు నింపే విధంగా ఉపాధి ఉద్యోగ అవకాశాలు తో పాటు ప్రతి పేద కుటుంబం ఆర్థిక అభివృద్ధి చెందాలి అని కూటమి ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి అభివృద్ధి సంక్షేమం అందించాలి అనే లక్ష్యం తో రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన చేస్తుంది అని ఈ కొత్త సంవత్సరంలో ప్రతీ కుటుంబానికి మంచి జరగాలని కోరుతున్నాను అని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.
ఈ కార్యక్రమంలో టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ రమేష్ నాయుడు ట్రైకార్ డైరెక్టర్ కృష్ణారావు గిరిజన సహకార సంస్థ డైరెక్టర్ బొర్రా నాగరాజు దరెల సర్పంచ్ పాండు రంగ స్వామి బాకూరు సర్పంచ్ వెంకటరమణ రాజు అందిభ సర్పంచ్ సత్యనారాయణ శోభకోటా సర్పంచ్ శశి భూషణ్ నాయుడు గూడ సర్పంచ్ జ్ఞాన ప్రకాష్ మాజీ ఎంపీపీ కొండయ్య మాజీ ఎంపీపీ దాన్నే రావు మాజీ వైస్ ఎంపీపీ అమ్మన్న మాజీ సర్పంచ్ వెంకటరావు హుకుంపేట మండలం అధ్యక్షుడు తులసీరావు ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం డుంబ్రిగూడ మండల అధ్యక్షుడు సుబ్బారావు ఎంపీటీసీ కొమ్ము రామ మహిళాలు సత్యవతి మహేశ్వరి ద్రౌపతి కళావతి రాధిక టీడీపీ నాయకులు లొట్టి త్రినాధ్ అబ్దుల్లా సాయిరాం రమేష్ అప్పలరాజు త్రినాధ్ మురళి సాగర్ జగదీష్ మంద్యగురు స్వామి వివిధ శాఖల అధికారులు సిబ్బంది కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ 2025 క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ




**గూడెం కొత్త వీధి పెన్ పవర్ జనవరి 1:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలో ఏపీటీఎఫ్ అధ్యక్షులు కిట్లంగి పెద్దబ్బాయి ప్రధాన కార్యదర్శి నాడేల ధారబాబు ఆధ్వర్యంలో ఎంఈఓలు తగ్గి సత్యనారాయణ,రామన్న సమక్షంలో నూతన సంవత్సర డైరీ,క్యాలెండర్,జీవో బుక్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ అన్ని ఉపాధ్యాయ సంఘాలకు మాతృ సంఘమైన ఏపీటీఎఫ్ సుదీర్ఘ కాలంగా ఉపాధ్యాయ సమస్యల పట్ల ఎనలేని కృషి చేస్తుందని, సిపిఎస్ మరియు ఉపాధ్యాయ సర్వీసు నిమిత్తం జిల్లా రాష్ట్ర స్థాయిలలో ముందుండి పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు తగ్గి సత్యనారాయణ,రామన్న లతో పాటు ఏపీటీఎఫ్ గౌరవ సంఘ సభ్యులు సాగిన సత్యనారాయణ, సడ్డ వెంకటేశ్వర్లు,సాగిన సోమలింగం,రెడ్డి వెంకటేశ్వర్లు, కంకిపాటి గణపతి రావు, సాగిన లక్ష్మణరావు,చల్లంగి రవిచంద్ర,పి. బాలయ్య,ఎన్. రవి,కిట్లంగి చిరంజీవి,పి. సతీష్,ఎస్. బాలకృష్ణ,ఏ. కృష్ణ బాబు,ఏ. లక్ష్మణరావు, జె సురేష్ తదితరులు ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దొడ్డికొండ గ్రేస్ గాస్పల్ చర్చిలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు




### దైవ సేవకులకు సన్మానం

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి1:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనాపల్లి పంచాయతీ దొడ్డికొండ గ్రామంలో గ్రేస్ గాస్పల్ చర్చి వద్ద నూతన సంవత్సర వేడుకలను దైవ సేవకులు పాస్టర్ సుబ్బారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దైవజనులు మాట్లాడుతూ 2024 సంవత్సరం గతించి 2025 సంవత్సరంలోకి అడుగు పెట్టామని, ప్రజలు దేవుని యందు విశ్వాసముంచి వాక్యానుసారంగా జీవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దైవజనులు పాస్టర్ పాంగి సుబ్బారావు దంపతులు,పాస్టర్ పాంగి జయరాజు దంపతులు,పాస్టర్ కొర్ర విక్టరీ బాబు దంపతులు, పాస్టర్ కొర్ర జాషువా దంపతులు,పాస్టర్ గెమ్మెలి కోటిబాబు దంపతులకు స్థానిక సంఘస్తులు ఘనంగా సన్మానించారు. అనంతరం కొంతమంది మహిళలకు స్థానిక వైసిపి నాయకులు వంతల చంటిబాబు ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వంతల రాజ్ కుమార్, వంతల బుజ్జిబాబు, వంతల రాజు,గెమ్మెలి రాంబాబు,పాతున లక్ష్మణ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## పెన్ పవర్ విలేఖరి దంపతులకు సన్మానం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి1:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనాపల్లి పంచాయతీ దొడ్డుకొండ గ్రేస్ గ్రాస్పల్ చర్చి వద్ద పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ మాదిరి చంటిబాబు,నిర్మల కుమారి దంపతులకు స్థానిక దైవజనులు పాస్టర్ పాంగి సుబ్బారావు ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఘనంగా సన్మానించారు. జిల్లా వ్యాప్తంగా అనేక ప్రజా సమస్యలను వెలికితీస్తూ, ప్రజలకు సేవ చేస్తున్నందుకు గాను నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సన్మానం ద్వారా సత్కరిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పెన్ పవర్ రిపోర్టర్ చంటిబాబు మాట్లాడుతూ నూతన సంవత్సరం మొదటి రోజున దేవుని సన్నిధిలో ఇలా సన్మానం పొందటం నిజంగా దేవుని కృప అని, సన్మానం చేసినందుకు దైవజనులకు, పెద్దలకు సంఘానికి అంతటికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు. సన్మానం చేసిన వారిలో పాస్టర్ పాంగి సుబ్బారావు, పాస్టర్ కోటి బాబు, పాస్టర్ జయరాజు, పాస్టర్ జాషువా, పాస్టర్ విక్టర్ బాబు, వైసీపీ నాయకులు వంతల చంటిబాబు, గ్రామస్తులు వంతల రాజ్ కుమార్, వంతల రాజు, వంతల బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి యువతకు క్రీడారంగం ద్వారా ఉజ్వల భవిష్యత్తు



**గాజువాక పెన్ పవర్ జనవరి 01:**క్రీడాకారులకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుంది - ఆర్థికంగా స్థిరపడిన వారు మీ చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల్లో షిండే క్రీడాకారులకు ఆర్థిక సహాయం అందించి ప్రోత్సహించాలని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు స్థానిక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు.

గాజువాక నియోజకవర్గం 75వ వార్డు మొల్లివానిపాలెం గ్రామంలో గల ఎం సి సి క్రికెట్ క్లబ్ వారి 52 మంది క్రికెట్ ప్లేయర్స్ కు, మాజీ ఉక్కుఉద్యోగి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మొల్లి రాధప్రకాష్ ఆర్థిక సహాయంతో పెంటిరాజు స్పోర్ట్స్ చారిటీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్రికెట్ ప్లేయర్స్ కు కిట్లును అందజేశారు.

ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ, క్రీడాకారులకు కూటమి ప్రభుత్వం ఎల్లపుడూ అండగా ఉంటుందని, యువత ఎక్కువగా మొబైల్ గేమ్స్, సోషల్ మీడియా అంటూ ఎక్కువగా ఫోన్ల తో బిజీగా ఉంటున్నారని, పిల్లలు మైదానాల్లో గడపాలని, చదువుతో పాటు, క్రీడలపై కూడా ఆసక్తి కనబరచాలని, ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు క్రీడలకు ప్రోత్సాహంతో పాటు, ఉద్యోగ అవకాశాల్లో ఎక్కువ ప్రాధాన్యత కల్పించడానికి చట్ట సవరణలు కూడా చేయడం శుభ పరిమాణం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా తెలుగుయువత ప్రధానకార్యదర్శి మొల్లి పెంటిరాజు, రాధ ప్రకాష్, రమణ , అప్పలనాయుడు, రాజు, ప్రదీప్, అనిల్, రమేష్ , రాంబాబు, వెంకటేష్, వాసు క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కంపు మానుపాకల వద్ద రెండు బైకులు ఢీ,

ముగ్గురికి తీవ్ర గాయాలు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 1:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం కంపు మానుపాకలు వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను హుటాహుటిన జీకే వీధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. పీకే గూడెం గ్రామానికి చెందిన మువ్వల సుబ్బారావు(35), పీకే గూడెం గ్రామానికి చెందిన మువ్వల సూరి(20), మువ్వల సాకేత్(5) లను అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స నిర్వహించారు. అయితే మువ్వల సుబ్బారావు పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఆయనకు మెరుగైన వైద్యం కొరకు చింతపల్లి ఆస్పత్రికి తరలించారు.

# సవేర హొటల్ లో దొంగలు నుంచి రూ.33 వేలు రికవరి

క్రైమ్ ఏ డీ సి పి మోహన రావు



**విశాఖ క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, జనవరి 01** :ద్వారక పోలీసు స్టేషన్ పరిధి సవేరా హొటల్ లో ఒక వ్యక్తి నుంచి దొంగిలించిన నిందుతుడు నుం చి రూ.33 వేలు రికవరి చేశామని క్రైమ్ ఏ డీ సి పి ఎం. మోహన్ రావు, తెలిపారు.ఆయన ఎం వి పీ క్రైమ్ పోలీసు స్టేషన్ లో మీడియా సమా వేశంలో మాట్లాడారు. విశాఖ జగదాంబ జంక్షన్ కి చెందిన ఒక వ్యక్తి ద్వారకా నగర్ సవెర హొట ల్ లో డిసెంబర్ 27 న దిగారని తెలిపారు. టి. విశ్వత్ సూర్య, ఎన్.బాల రాజు, ఎస్.వంశీ, పీ. బాల రాజు, డి గణేష్, ఎస్.మణికంఠ, ఫిర్యాదు మీద దాడి చేసి ఫోన్లు బలవంతంగా లాక్కుని గూగుల్ పే ద్వారా , ఏ టి ఏం కార్డు ద్వారా రూ .33 వెలు కాజేసారు అన్నారు. ద్వారక క్రైమ్ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి నిందితు లను అరెస్టు చేసి, రిమాండ్ కి తరలించారు అన్నారు. క్రైమ్ ఏ సి పి ఎ.వెంకట రావు, రామ్ నగర్ కి చెందిన నిందితుల్లో సూర్య ప్రధాన నిందితుడు అన్నారు. మొబైల్ ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి విజయ నగరం చేరుకున్నారు అని తెలిపా రు. పోలీసులు ఎం వి పీ కాలనీ లో నిందితుల ను అరెస్టు చేశాము అన్నారు. ఎం వీ పి, ఆరి లోవ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు అన్నా రు.మణికంఠ మీద ఆరు కేసులు వున్నాయి అని గుర్తు చేశారు.

# నిర్లక్ష్యంగా వ్యవహరించిన స్కూల్ హెచ్ఎం,వార్డిన్ ను, తక్షణమే సస్పెండ్ చేయాలని విద్యార్థిని తండ్రి ఫిర్యాదు





**పాడేరు,పెన్ పవర్ జనవరి.1** రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్.అరుకు పార్లమెంట్ ఎంపీ గుమ్మ తనుజరాణి,పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు. విద్యార్థిని తండ్రి ఫిర్యాదు

జి మాడుగుల మండలం గాంధీనగర్ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల లో పదో తరగతి చదువుతున్న తమ పాపను అత్యాచారం ఘటనకు నిర్లక్ష్యంగా వ్యవహరించిన స్కూల్ యాజమాన్యం హెచ్ఎం, వార్డెన్లను తక్షణమే సస్పెండ్ చేసి మైనర్ బాలికను చూడకుండా అసత్య ఆరోపణలు చేస్తున్న అధికారులు పైన కూడా చర్యలు తీసుకోవాలని విద్యార్థిని తండ్రి ఈరోజు పాడేరు లో రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అరకు పార్లమెంటు ఎంపీ గుమ్మ తనుజరాని పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు బాధిత విద్యార్థిని తండ్రి మరియు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడం జరిగింది.

తండ్రి మాట్లాడుతూ తమ కూతురు పట్ల స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే ఇలాంటి ఘటన జరిగిందని, జరిగిన వాస్తవాలు పూర్తి తెలియకుండా,అధికారులు తమ కూతురుపై అనవసరమైన నిందలు మోపుతున్నారని,ఇది కేవలం స్కూల్ యాజమాన్యాన్ని రక్షించటం కోసం,అధికారులు తమ తప్పులను కప్పిపుచ్చుకోవడం,ఒక మైనర్ బాలికను చూడకుండా తమకు న్యాయం చేయవలసిన అధికారులే అసత్య ఆరోపణలు చేయటం చాలా దారుణమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.తమ కూతురుని హెచ్ఎం వార్డిన్ల పర్మిషన్ ఇస్తే ఇంటికి తీసుకువచ్చి మళ్లీ నేను బాధ్యతగా స్కూల్లో దిగబెట్టానని,స్కూల్లో తమ పిల్లలను రక్షణగా చూసుకోవలసిన బాధ్యత హెచ్ఎం వార్డిన్ కు ఉన్నప్పటికీ బాధ్యతలు మరిచి మాట్లాడటం,స్కూల్ గేట్ కి ఎవరు బయటకు వెళుతున్నారు ఎవరు లోపట వస్తున్నారు చూసుకోవలసిన కనీస బాధ్యత మరిచిపోయి, తల్లితండ్రులపై నిందలు మోపటం సరైన పద్ధతి కాదు అన్నారు.తమ కూతురు ఏమైనా తప్పుగా ప్రవర్తిస్తే ఒక తండ్రిగా నాకు సమాచారం అందించవలసిన బాధ్యత ఉన్నప్పటికీ,మూడు రోజులుగా విద్యార్థిని కనిపించకపోయినా తండ్రిగా నాకు ఎలాంటి సమాచారం స్కూల్ యజమాని ఇవ్వకుండా తన భార్య స్కూలుకు వెళ్లిన తర్వాతనే జరిగిన ఘటన వెలుగులోకి వచ్చిందని అన్నారు.మేము మా అమ్మాయి ఏదని స్కూల్ కి వెళ్లి అడిగిన తర్వాత మీ అమ్మాయిను ఎక్కడున్నా మీకు అప్పజెప్పే బాధ్యత మాది అంటూ,అదే రోజు సాయంత్రం ఫలానా వ్యక్తులు ఆటో ఫోన్ నెంబర్ వాళ్లు మీ పాపను తీసుకువెళ్లారని



హెచ్ఎం వార్డెన్ కి ఎలా తెలుసు అని వారు ప్రశ్నించారు.అదేవిధంగా ఈ విషయం తల్లితండ్రులకు తెలిసిపోయిందని,తన బంధువులు ఇంటికి మా అమ్మాయిని ఎలా తీసుకువెళ్లి వదిలేసి వచ్చారని వారు అన్నారు.తప్పులను కప్పిపుచ్చుకోవడం కోసం బాధ్యత రహితంగా మాట్లాడుతున్న హెచ్ఎం, వార్డెన్ తక్షణమే సస్పెండ్ చేసి తమకు న్యాయం చేయాలని ఒక తండ్రిగా వేడుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు.సిహెచ్ మత్స్యరాజు ,బి గోవిందరావు ,కే గోపాల్, వారితోపాటు గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ పాల్గొనడం జరిగింది.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అధికారులు ప్రజా ప్రతినిధులు వ్యాపారస్తులు.





**పాడేరు,పెన్ పవర్ జనవరి.1**అల్లూరి జిల్లా పాడేరు వైఎస్ఆర్సిపి క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మత్స్య రాస విశ్వేశ్వర రాజు కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అధికారులు ప్రజా ప్రతినిధులు,

2025 కొత్త సంవత్సరం సందర్భంగా పాడేరు శాసన సభ్యులు క్యాంప్ కార్యాలయంలో మత్స్యరాస విశ్వేశ్వర రాజు కి జిల్లా వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు,ఉద్యోగస్తులు, నాయకులు,కార్యకర్తలు అభిమానులు వ్యాపారస్తులు పలువురు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చంతో నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు,





# సభాపతి అయ్యన్నను మర్యాదపూర్వకంగా కలిసిన వెలమ సంఘం నేతలు



**గాజువాక పెన్ పవర్, జనవరి 01:**నూతన సంవత్సరం సందర్భంగా గాజువాక వెలమ సంక్షేమ సంఘం ప్రతినిధులు శాసన సభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడుని మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో చేపడుతోన్న సేవా కార్యక్రమాలను ఆయనకు వివరించారు.కొత్త సంవత్సరంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని,ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నత లక్ష్యంతో రాష్ట్రాన్ని ప్రగతి బాటలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు.సంఘం ద్వారా ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలవాలని అయ్యన్న ఆకాంక్షించారు.65 వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు నేతృత్వంలో సంఘం ప్రతినిధులు వెన్నెల ఈశ్వరరావు,వాసిరెడ్డి విజయ్ కుమార్,బండారు సత్యారావు సభా పతిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# నర్సీపట్నంలో అట్టహాసంగా నూతన సంవత్సర వేడుకలు



- వేడుకలకు స్పీకర్ అయ్యన్న దూరం
- ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల గట్టు బందోబస్తు

**నర్సీపట్నం, పెన్ పవర్ (జనవరి 1) :**నర్సీపట్నం నియోజకవర్గంలో నూతన సంవత్సర వేడుకలు అట్టహాసంగా జరిగాయి. డిసెంబర్ 31 రాత్రి యువకులంతా ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. రాయల్ రిసార్ట్స్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలకు చాలామంది కుటుంబంతో సహా హాజరై ఆనందంగా గడిపారు. బుధవారం ఉదయం తమ అభిమాన నాయకులకు శుభాకాంక్షలు తెలిపేందుకు కార్యకర్తలు



వెల్లువెత్తడంతో నాయకుల ఇళ్ళు సందడిగా మారాయి. నర్సీపట్నంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ వేడుకలకు దూరంగా ఉన్నారు. ముందుగానే కార్యకర్తలకు సమాచారం ఇవ్వడంతో ఆయన ఇంటికి అభిమానులు, కార్యకర్తలు, నాయకులు రాలేదు. మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ ఇంటి వద్ద, మాజీ డిసిసిబి చైర్ పర్సన్ శ్రీమతి చింతకాయల అనిత సన్యాసిపాత్రుడు ఇంటివద్ద అభిమానుల కోలాహలం కనిపించింది. మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, నియోజకవర్గం వైసీపీ మహిళా అధ్యక్షురాలు గణమ్మ, తదితర మహిళ నేతలు ఉమాశంకర్ గణేష్ కు శుభాకాంక్షలు తెలియజేసి, పుష్ప గుచ్ఛం అందజేశారు. శ్రీ దుర్గా మల్లేశ్వరి స్వామి వారి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ చెరుకూరి సత్యన్నారాయణ, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మళ్ళ గణేష్, దాడి బుజ్జి, మామిడి శ్రీను తదితరులు ఉమాశంకర్ గణేష్, చింతకాయల సన్యాసిపాత్రుడలను గజమాలతో సత్కరించారు. చింతకాయల సన్యాసిపాత్రుడును ఆయన బాల్య స్నేహితులు గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు





తెలిపారు. నియోజకవర్గంలో నాలుగు మండలాల నుండి అభిమానులు, కార్యకర్తలు వైసిపి నాయకులు తరలివచ్చి ఉమాశంకర్ గణేష్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. చింతకాయల సన్యాసిపాత్రుడు పెదబొడ్డేపల్లి పార్టీ కార్యాలయంలో ఉమాశంకర్ గణేష్ ను ప్రత్యేకంగా సాలువాతో సత్కరించి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. నర్సీపట్నంలో మంగళవారం రాత్రి బుధవారం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా టౌన్ సిఐ గోవిందరావు, రూరల్ సీఐ రేవతమ్మ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా బిర్యానీ పాయింట్లు, పూల దుకాణాలు, స్వీట్స్ స్టాల్స్ రద్దీగా మారాయి.

# ఘనంగా నూతన సంవత్సర కేక్ కటింగ్



**ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి బొండా**

**గాజువాక పెన్ పవర్ జనవరి01:** జీవీఎంసీ 87 వార్డు పరిధిలో వడ్లపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. వార్డ్ అధ్యక్షులు రాజాన రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం పాల్గొని, ముందుగా వార్డ్ కూటమి నాయకులకు, కార్యకర్తలకు మరియు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ అనంతరం ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని ఒకరికొకరు కేక్ తినిపించుకున్నారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రజలు నూతనోత్సాహంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలని కొత్త సంవత్సరంలో ఆ దేవుని ఆశీస్సులతో వార్డ్ లో అభివృద్ధిలో భాగంగా మెయిన్ రోడ్ నిర్మాణం. ప్రధాన కాలువ సిద్ధార్థ నగర్ నుండి వడ్లపూడి హైవే వరకు ఎన్టీఆర్ నగర్ నుండి శ్రీ నిలయం మీదగా ముస్లిం వీధి వరకు మన వార్డులో ఉన్న ఏకైక గ్రౌండ్ సిద్ధార్థ నగర్ పక్కన ఇటు కాలింగ్ విది మధ్యలో ఉన్న నాలుగు ఎకరాల 30 సెంట్లు స్థలంలో ఇండోర్ అండ్ అవుట్డోర్ స్టేడియం తయారు చేయుటకు వార్డ్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని వార్డ్ ప్రజలు ఆనందంగా అష్టఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.గత సంవత్సరంలో వార్డ్ అభివృద్ధి పనులకు సుమారు 12 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని ఈ నూతన సంవత్సరంలో వాటికి శంకుస్థాపనలు జరుగుతాయని వార్డు అభివృద్ధిలో తను ఎప్పుడు ముందుంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, సెక్రెటరీ సత్తిబాబు,జిల్లా నాయకలు

డీ వీ అప్పారావు, కళ్లేపల్లి శ్రీనివాస్ వర్మ సీనియర్ నాయకులు ప్రగడ దానయ్య, పావడ రమణమూర్తి, సిరసపల్లి బాబురావు, జనసేన నాయకులు ఎస్ కనకరాజు.జోసెఫ్, పెంటయ్య, బొడ్డా ప్రకాష్, బొట్టా ప్రకాష్,కడుపుట్ల శ్రీను,కర్రి కృష్ణ, అఖిల్, చిన్న కళ్యాణ్ చక్రవర్తి, నాగేశ్వరరావు, మోహన్ రావు, భీముడు, గురవయ్య, రాము, సింహాద్రి, వడ్లపూడి శాఖ ఉక్కు కార్మిక కలసి సంఘం.తిరుమల నగర్ , గణేష్ నగర్ మరియు సిద్ధార్థ నగర్ అసోసియేషన్, టిజిఆర్ నగర్. లక్ష్మీపురం మూడమ్మవాళ్ళ ఆలయ కమిటీ.ఆర్యవైశ్య సంఘం, శానిటరీ సిబ్బంది ,సచివాలయం సిబ్బంది, కుటమి కుటుంబ సభ్యులు, వార్డ్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, యాచకులకు చీరల పంపిణీ.

● హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు టి మల్లేష్

**చింతపల్లి పెన్ పవర్ జనవరి 1:-** మండలంలోని పెదబరడ పంచాయతీ కృష్ణాపురం లో క్రిస్మస్ , నూతన సంవత్సర వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కృష్ణాపురంలో క్రైస్తవ సంఘస్తులు అందరూ కలిసి క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలనుపురస్కరించుకొని హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు టి మల్లేష్ పాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించినఈకార్యక్రమంలో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, యాచకులు, ఒంటరి మహిళలు, నిరుపేద కుటుంబాలకు, మంగళవారం హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు మల్లేష్ పాస్టర్ బృందం సభ్యులు చీరల పంపిణీ చేశారు. అనంతరం పాత ఏడాదికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలకడం కోసం ఏర్పాట్లు చేశారు. నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బి సింహాచలం, టెక్నికల్ అసిస్టెంట్ బి సన్నీ బాబు, చిన్న, రవిబాబు, రామారావు, బోధకులు, ఆదినారాయణ, దేవుడు, కె సత్తిబాబు, కె ఇమ్మానియేల్, ఎన్ లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా రాజీనామాలు సమర్పించి ప్రభుత్వంపై ధర్నా చేయడం మాజీ వాలంటీర్లకు తగునా.

జనసేన పార్టీ చింతపల్లి మండల ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి (పండు).



**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 1:-** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా వాలంటీర్ వ్యవస్థను కొనసాగించడమే గాక వేతనాలు పెంచుతామని చెప్పినప్పటికీ గ్రామ వాలంటీర్ల చేత స్వచ్ఛందంగా రాజీనామాలు చేయించి వారిని మోసగించింది వైకాపాయేనని జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు కిముడు కృష్ణమూర్తి (పండు) అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన వాలంటీర్ వ్యవస్థను కొనసాగించడంతో పాటు, వాలంటీర్లకు మేలు చేయాలని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆలోచన చేసినప్పటికీ నాటి వైకాపా సర్కార్ తాము తీసుకువచ్చిన వాలంటీర్ వ్యవస్థను తమ పార్టీ ప్రచార సాధనంగా ఉపయోగించుకోవాలనే దురుద్దేశంతో వాలంటీర్ల అందరి చేత మూకుమ్మడి రాజీనామాలు చేయించింది వైకాపాయే అన్నారు. వాలంటీర్ వ్యవస్థ అంటూ ఉంటే కొనసాగించలేదని, తమకు వేతనాలు పెంచలేదనే ప్రశ్న ఉత్పన్నం అయ్యేదని అటువంటిది ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే సమయానికి గ్రామ వాలంటీర్ వ్యవస్తే లేదన్నారు. వ్యవస్థలోనే లేని వాళ్లకు ఈ ప్రభుత్వం ఏ రకంగా న్యాయం చేయాలని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల ప్రచార సమయంలో వాలంటీర్లు వైసీపీకి ప్రచారకర్తలుగా వ్యవహరించారన్నారు. ఎన్నికల తర్వాత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, తమతో వైసిపి నేతలు బలవంతంగా రాజీనామాలు చేయించారనీ, తాము స్వచ్ఛందంగా రాజీనామా చేయలేదని చెప్పే మాజీ వాలంటీర్లు రాజీనామా చేయించిన వారిపై ఫిర్యాదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వాలంటీర్ వ్యవస్థ అంటూ ఉంటే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కొనసాగించకపోతే దానిపై ధర్నాలు చేస్తే ప్రతి ఒక్కరు హర్షించే వారన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా వ్యవహరించే వాలంటీర్లు ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఉద్యోగుల వలె ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సంధానకర్తలుగా పనిచేయవలసి ఉండగా గ్రామ వాలంటీర్లు వైకాపా కార్యకర్తలుగా ఏకపక్షంగా వ్యవహరించి రాజీనామాలు సమర్పించడం వ్యక్తిగతంగా చేసుకున్న అపరాధమే తప్ప దాంతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. సర్పం తన పిల్లలను తానే తిన్నట్లు వైకాపా ప్రభుత్వం తాను తీసుకువచ్చిన వాలంటీర్ వ్యవస్థను తనతోనే తొలగిపోవాలన్న చందంగా వ్యవహరించిందని ఆయన ఆరోపించారు. వైకాపా చేసిన తప్పుని, నేడు ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై నిందారోపణలు చేయడం సరికాదన్నారు.

## దుచ్చరిపాలెం బ్రిడ్జి వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీ







ముగ్గురికి తీవ్ర గాయాలు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి1:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో నూతన సంవత్సరం రోజున వేరువేరు ప్రాంతాలలో పరస్పరం రెండు ద్విచక్ర వాహనాలు(పల్సర్ బైకులు) ఢీకొని తీవ్ర గాయాల పాలైన సంఘటనలు జనవరి ఒకటవ తేదీన జరిగాయి. గూడెం కొత్త వీధి మండలం రింతాడ పంచాయతీ దుచ్చరపాలెం బ్రిడ్జి వద్ద రెండు ద్విచక్ర వాహనాలు(పల్సర్ బైకులు) పరస్పరం ఢీకొట్టుకోవటంతో వాటిపై ప్రయాణం చేస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. పాడేరు నుండి అమ్మవారి దారకొండ వైపు వెళ్తున్న జంపరంగి గణేష్ కు తీవ్ర గాయాలు కాగా మరో పల్సర్ బైక్ పై సప్పర్ల నుండి చింతపల్లి వెళ్తున్న గుమ్మల పవన్,కోర్ర సాయి లకు తీవ్ర గాయాలు అయ్యాయి. అటుగా వస్తున్న గూడెం కొత్తవీధి ఎస్సై అప్పలసూరి క్షతగాత్రులను హుటాహుటిన చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్ కార్యాలయంలో..





● ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**పెందుర్తి, పెన్ పవర్, జనవరి 1 :** రాంపురం క్యాంప్ కార్యాలయంలో పెందుర్తి మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్ రాజ్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బైలపూడి భగవాన్ జయరామ్, జడ్పీటీసీ ఉప్పిలి దేవి కనకరాజు, సీనియర్ నాయకులు కొతన రాము, 97వ వార్డు అధ్యక్షులు మెంతి మహేష్, 95వ వార్డు అధ్యక్షులు రాపర్తి మాధవరావు,93వ వార్డు అధ్యక్షులు దాసరి సత్తిబాబు, 88వ వార్డు అధ్యక్షులు గండ్రెడ్డి మహాలక్ష్మి నాయుడు, 98వ వార్డు అధ్యక్షులు కోలుసు ఈశ్వరరావు, అనకాపల్లి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పాలిసెట్టి సురేష్ రాజ్, మాజీ కార్పొరేటర్ చోప్ప నాగరాజు, జేపీపాలెం మాజీ సర్పంచ్ కొన శ్రీనివాస్, పరవాడ మండలం పార్టీ అధ్యక్షులు కొన రామారావు, సబ్బవరం మండల పార్టీ అధ్యక్షులు కర్రి బాబు, సబ్బవరం మాజీ ఎంపీపీ సబ్బవరపు ముత్యాలనాయుడు, గలిభిమాద్రం సర్పంచ్ రాజేష్ భర్ణికం సర్పంచ్ పెద్దిసెట్టి శేఖర్, వాలిమెరక సర్పంచ్ బొడ్డు ప్రకాష్, గవరపాలెం సర్పంచ్ కోయిలాడ శ్రీను, సబ్బవరం సర్పంచ్ దెడ్డం ప్రసాద్, ఎంపీటీసీ బైలాపూడి దేముడు బాబు, అంతకపల్లి సర్పంచ్ నారాయణ మూర్తి, బంగరమ్మపలెం ఎంపీటీసీ రాపేటి రాము, మాజీ ఆర్ఇసిఎస్ వైస్ చైర్మన్ కాపుసెట్టి శేషుబాబు, చింతగట్ల ఉపసర్పంచ్ గోంప అప్పారావు, ఇరువాడా సర్పంచ్ బలిరెడ్డీ కనక రాజు, అదిరెడ్డి మురళీ, జోబ్ దాస్, పీతల అప్పలరాజు, దాడి నూకరాజు, తమార్ల నర్సింగ్,మాజీ సింహాచలం దేవస్థానం సభ్యులు సూరిసెట్టి సూరిబాబు,రాంబాబు,రామకృష్ణ, బీఎన్ రాజు, బొర్రయ్య, 79వ వార్డు నాయకులు కర్రి వినోద్ కుమార్, 77వ వార్డు నాయకులు కొవిరి శివ ,బట్టు పైడి రెడ్డి, కావాలి వాసు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు మరియు ప్రజలు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## పేడాడ రమణికుమారికి నివాసంలో..





**ఘనంగా నూతన సంవత్సర వేడుకలు**

**ఎన్ఏడి, పెన్ పవర్, జనవరి 1 :** విశాఖపట్నం, మాధవధార డా.బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు మరియు వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పేడాడ రమణికుమారి నివాసంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా, నియోజకవర్గానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, మరియు నియోజకవర్గ ప్రజలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## పెన్ పవర్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన వైసిపి నాయకులు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 1:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం వంచుల పంచాయతీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వనపల రాజేష్,లొంజా గణపతి ప్రశ్నించడం మన హక్కు నినాదంతో వెలువడుతున్న పెన్ పవర్ పత్రిక యొక్క 2025వ సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.

## ఎంపీ డాక్టర్ తనూజ రాణిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీపీ కుమారి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి1:** అరకు పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ గుమ్మ తనుజారాణిని నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గూడెం కొత్త వీధి ఎంపీపీ బోయిన కుమారి పాడేరు వెళ్లి క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ భర్త శెట్టి వినయ్ పాల్గొన్నారు. ఇరువురికి ఎంపీపీ కుమారి, వైసిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు కోర్రా రాజులమ్మ,కిల్లో ఈశ్వరమ్మ, వైసిపి నాయకులు కంకిపాటి గిరిప్రసాద్, కంకిపాటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి1:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గూడెం కొత్త వీధి మండలం ఎంపీపీ బోయిన కుమారి కొంతమంది మహిళా ఎంపీటీసీలతో కలిసి పాడేరు ఎమ్మెల్యే మత్స్య రాస విశ్వేశ్వర రాజులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు కొర్ర రాజులమ్మ,కిల్లో ఈశ్వరమ్మ. వైసిపి నాయకులు కంకిపాటి గిరి ప్రసాద్, కంకిపాటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం సందర్భంగా..

కేక్ కట్ చేసిన వైసీపీ మండల అధ్యక్షులు బెహరా భాస్కరరావు





**గోపాలపట్నం, పెన్ పవర్, జనవరి 1 :** నూతన సంవత్సరం సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు బెహరా భాస్కరరావు చేతుల మీదుగా కేక్ కట్ చేసి, నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంస్థల మహిళలు పాల్గొన్నారు.

## శ్రీ స్వామివారి సన్నిధిలో వైభవంగా పగల్ పత్తు ఉత్సవము





**సింహాచలం, పెన్ పవర్, జనవరి 1 :** శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం సింహాచలం, శ్రీ స్వామివారి సన్నిధిలో బుధవారం ఉదయం అర్చక స్వాములు వేద పండితులు నాదస్వర వేదమంత్రాలతో స్థానాచార్యుల ఆధ్వర్యంలో పగల్ పత్తు ఉత్సవము అత్యంత వైభవంగా జరిపించారు. ఉదయం దేవాలయంలో శ్రీ స్వామివారి తిరువీధి, విశేష ఉత్సవము అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఉత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ధనుర్మాసం సందర్భంగా..

శ్రీ స్వామివారి సన్నిధిలో అమ్మవారి తిరువీధి మహోత్సవం





**సింహాచలం, పెన్ పవర్, జనవరి 1 :** శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం సింహాచలంలో ధనుర్మాసం సందర్భంగా తెల్లవారుజామున శ్రీ స్వామివారి సన్నిధిలో అమ్మవారి తిరువీధి మహోత్సవం ఆలయ స్థానాచార్యులు టి పి రాజగోపాల్ వారి ఆధ్వర్యంలో అర్చక స్వాములు వేద పండితులు నాదస్వర వేదమంత్రాలతో బేడా మండపములో అమ్మవారి పల్లకి సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు.

# మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ కి..





**నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పేడాడ రమణి కుమారి**

**ఎన్ఏడి, పెన్ పవర్, జనవరి 1 :** విశాఖపట్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ కి డా.బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు మరియు వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పేడాడ రమణికుమారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## కార్పొరేటర్ బొమ్మిడి రమణకు..







నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పలువురు

**ఎన్ఏడి, పెన్ పవర్, జనవరి 1 :** జీవీఎంసీ 90వ వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణని మర్యాదపూర్వకంగా కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు పలువురు తెలిపారు. అందులో ప్రధానంగా జీవీఎంసీ జోన్ 8 మరియు 90వ వార్డ్ జీవీఎంసీ అధికారులు, సిబ్బంది, సచివలయాల అడ్మిన్ లు, కార్యదర్శులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, 90వ వార్డ్ కి సంబంధించి వివిధ కాలనీల సంఘాల ప్రతినిధులు, అంగన్వాడీ వర్కర్లు, ఆర్పీలు, మిత్రులు, శ్రేయోభిలాషులు పలువురు పాల్గొన్నారు.

## విశాఖ పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో..





- ఎమ్మెల్యే గణబాబు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



**గోపాలపట్నం, పెన్ పవర్, జనవరి 1 :** విశాఖ పశ్చిమ నియోజకవర్గం కార్యాలయం, గోపాలపట్నంలో నూతన సంవత్సర వేడుకలు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో టీడీపీ, జనసేన, బీజేపీ, జిల్లా నాయకులు, టీడీపీ వార్డ్ కార్పొరేటర్లు, మహిళా నాయకులు, జీవీఎంసీ, రెవెన్యూ, అధికారులు, పోలీసుఅధికారులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ సంఘాల నేతలు

గణబాబుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ నాకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ.. పేరు పేరునా ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## మండల పరిషత్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు





**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 1:** మండల పరిషత్ కార్యాలయంలోబుధ వారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి . ఈ కార్యక్రమంలో ఎంపిపి కుండా అన్నపూర్ణ,కు ఎంపిడిఓ ఎం పి డివో బి కె ఎస్.ఎస్ వి రామన్ పువ్వుల బుకే ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలపరిషత్ పరిపాలనాధికారి, వి.రామ స్వరూప్, సీనియర్ సహాయకులు, పి. అనిల్ కుమార్, జూనియర్ సహాయకులు, ఆర్.ఎస్. ప్రత్యూష టైపిస్ట్ పి. పురుషోత్తమ రావు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. మండలప్రధానోపాధ్యాయులు యుటిఎఫ్ సభ్యులు నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు , గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ రెవెన్యూ సిబ్బంది, పాల్గొన్నారు

## అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ



**కాకినాడ. పెన్ పవర్ జనవరి 1 :**అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానం సంపాదించుకోవాలని ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ నారాయణరావు పేర్కొన్నారు.బుధవారం నూతన సంవత్సర వేడుకులను పురస్కరించుకుని కాకినాడ సిటీ వాడబలిజ మత్స్యకార అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్సీ పద్మశ్రీ నారాయణ రావుని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పమాలలేసి,సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పద్మశ్రీ నారాయణ రావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకుని ముందుకు సాగడం ప్రతీ ఒక్కరు అలవర్చుకోవాలని హితవు పలికారు.వాడబలిజ మత్స్యకారుల అభివృద్ధి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కొత్త సంవత్సరం అందిరికి మేలు,మంచి చేయాలని ఆకాంక్షించారు.ఈసందర్భంగా వాడబలిజ మత్స్య కార అసోసియేషన్ ప్రెసిడెంట్ నీలపల్లి కామరాజు మాట్లాడుతూ తమ అసోసియేషన్ ఆవిర్భావానికి సంపూర్ణ సహకారం అందించిన ఎమ్మెల్సీ పద్మ శ్రీ నారాయణ రావుకీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ చుక్కా నూకరాజు,సెక్రటరీ గరికిన సతీష్ బాబు,ట్రెజరర్ లయన్ పిరిది మంగరాజు, పెద్దలు బడేగోవింద్, పేర్ల రజిని తదితరులు ఉన్నారు.

## ఘనంగా సేవియర్ లూథరన్ చర్చ్ లో నూతన సంవత్సర వేడుకలు





**ఎన్ఏడీ, పెన్ పవర్, జనవరి 1 :** స్థానిక జీవీఎంసీ 90వవార్డ్ లక్ష్మీనగర్ ఎఫ్ బ్లాక్ సేవియర్ లూథరన్ చర్చ్ లో పేరిష్ పాస్టర్ రెవరెండ్ లంకపల్లి జాకబ్ రాజు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగీకులగా ఎ.ఇ.ఎల్.సి. సీనియర్ పాస్టర్ రెవరెండ్ డాక్టర్. పెర్సి కె.వి.హీరమ్స్ హాజరై నూతన సంవత్సర సందేశాన్ని అందించారు. ముందుగా యువతీ, యువకులు, మహిళలు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు, ప్రత్యేక గీతాలు, బైబిల్ పఠనం చేశారు. గతించిన ఏడాది తన రెక్కల చాటున కాచి కాపాడిన దేవాది దేవునికి కృతజ్ఞతలు స్తుతులు చెల్లిస్తూ భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. అనంతరం కెక్ కటింగ్ చేసి తినిపించికుని పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రెజర్ నేతల శేఖర్, పిసిసి సభ్యులు కె. జాన్ సుధాకర్, పి.రాజ కుమార్,కుండ విజయ్ కుమార్, జి. షాలేమ్ రాజు ,కోనాల కరుణ్ కుమార్, స్త్రీల సమాజం, యూత్ లీగ్, సండేస్కూల్ మరియు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వాలను నమోదుకు విశేష స్పందన

- మల్కాపురం మాజీ ఎంపీటీసీ కొట్టే సుబ్బారావు



**ఏలూరు జనవరి 1( పెన్ పవర్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో నియోజకవర్గ శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్, బైరెడ్డి రాధాకృష్ణయ్య ( చంటి) ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుల నేతృత్వంలో ఏలూరు రూరల్ మండలం మల్కాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈనెల 26వ తేదీన ప్రారంభించడం జరిగిందని, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు కొట్టే సుబ్బారావు తెలిపారు. ఇప్పటివరకు 500 వరకు సభ్యత్వాలు నమోదు అయ్యే అని, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు సభ్యత్వాలను నమోదు కార్యక్రమాన్ని మరో 15 రోజులు పెంచిన సందర్భంగా మరికొన్ని సభ్యత్వాలు నమోదు కానున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు లోకలాపు సత్యనారాయణ, గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భర్త వేధింపులతో భార్య ఆత్మహత్య



**గోకవరం పెన్ పవర్ జనవరి 1 :** గోకవరం గ్రామానికి చెందిన వివాహిత షేక్ అనూష(24) బుధవారం ఉదయం ఇంటిలో ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.స్థానిక పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.

జగ్గంపేట మండలం మల్లిశాల గ్రామానికి చెందిన అనూష కుటుంబం గోకవరంలో నివాసముండేవారు.గోకవరం గ్రామానికి చెందిన షేక్ మీరా సాహెబ్ అనూష లు ఎనిమిదేళ్ళ క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నారు.వీరికి ఆరేళ్ల పాప ఐదేళ్ల బాబు ఉన్నారు.మీరాసాహెబ్ భార్య అనూషను త్రాగి వచ్చి అనుమానంతో శారీరకంగా, మానసికంగా తరచు వేధిస్తూ ఉండేవాడు.ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం పిల్లలను స్కూలుకు పంపి అనూష ఇంటిలో ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.అనూష తండ్రి వీరబాబు ఫిర్యాదుతో కేసునమోదు చేసి అనూష మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ,భర్త మీరా సాహెబ్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## యు.టి.ఎఫ్.జెండా ఆవిష్కరణ





**వి.ఆర్.పురం పెన్.పవర్.జనవరి.1** :యు.టి.ఎఫ్.స్వర్ణోత్సవాల రాష్ట్ర మహాసభలు కార్యక్రమంలో భాగంగా మండలంలోని రేఖపల్లి జంక్షన్,వద్ద బుధవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సీనియర్ యు.టి.ఎఫ్.సభ్యులు బి.రవికుమార్,ద్వారా యు.టి.ఎఫ్. జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.యు. టిఎఫ్.యాభై సంవత్సరాలు పూర్తి చేసుకున్న తరుణంలో స్వర్ణోత్సవ మహాసభ పోస్టర్లు,ఆవిష్కరణ చేశారు.ఈసందర్భంగా జిల్లా కార్యదర్శి యస్.నాగేశ్వరావు జిల్లా అడిట్ సభ్యులు డి.వి.వి.సత్యనారాయణ మాట్లాడుతూ 1974 వ సంవత్సరంలో ఒక చారిత్రక అవసరంగా, ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత చెన్ను పాటి లక్ష్మయ్య ఆశయ సాధనే లక్ష్యంగా ఏర్పాడిన యు.టి.ఎఫ్.విద్యారంగ వికాసం, ఉపాధ్యాయ సంక్షేమం,తద్వారా సమాజాభివృద్ధికై కృషి చేస్తుందని,అవిశ్రాంత పోరాటాలు,ఆర్థిక క్రమశిక్షణ,రాజీలేని అవినీతి వ్యతిరేక పోరాటాలు,స్వతంత్ర కార్యాచరణ,సమర్థ నాయకత్వం,కార్యకర్తల త్యాగ బుద్ధి,విభిన్న లక్షణాలు కలిగి ఉండడమే,ఐక్య ఉద్యమాలకు కీలక పాత్ర పోషిస్తూ ఉపాధ్యాయుల ఆకాంక్షలకు,సామాజిక అవసరాలకు అనుగుణంగా పనిచేయడం వలన అనేక మంది ఆదరాభిమానాలతో ఈ పురోభివృద్ధి సాధ్యమైందని,నేడు ఉపాధ్యాయులకు మెరుగైన ఆర్థిక పరిస్థితి,సౌకర్యాలు సాధనలో ప్రధాన భూమిక పోషించిందని,అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు యస్.జగదీష్, కె.వెంకటేశ్వర్లు యస్.రామకృష్ణ యం.బాబు పి.రాజు ఏ. రాము,కె.రాజశేఖర్,టీ.అర్జున్,పి.లింగారెడ్డి కె.రమేష్,జె. వెంకటరెడ్డి సి.హెచ్,వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువ



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 1**: నూతన సంవత్సరం సందర్భంగా జగ్గంపేట మండలం ఇర్రిపాక శివ కేశవుల ఆలయం వద్ద తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూకు పలువురు ప్రముఖులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు అన్నవరం సత్యనారాయణ స్వామి వారి వ్రతం నిర్వహించి మధ్యాహ్నం 2 గంటల నుండి ప్రజలకు అందుబాటులో ఉన్నారు. ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, పెద్దాపురం ఆర్డీవో, పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరి రాజు, పెద్దాపురం, కోరుకొండ సబ్ డివిజన్ లోని ముఖ్య అధికారులు, జగ్గంపేట నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు, జిల్లాలోని వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, జిల్లా టిడిపి నాయకులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గంలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు వేలాదిగా తరలివచ్చారు.

## సత్య దేవుని సన్నిధి లో పలువురు ప్రముఖులు







**అన్నవరం, పెన్ పవర్, జనవరి 1** : కాకినాడ జిల్లా అన్నవరం సత్యనారాయణ స్వామి వారి సన్నిధికి పలువురు ప్రముఖులు బుధవారం విచ్చేశారు. ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు దంపతులు, వైయస్సార్ సిపి మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ దంపతులు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దంపతులు అన్నవరం కొండపైకి స్వామి దర్శనార్థం విచ్చేయగా ఆలయ సాంప్రదాయం ప్రకారం ప్రధాన అర్చకులు, ఆలయ అధికారులు, కార్య నిర్వహణ అధికారి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. వీరు సత్యదేవుని వ్రతమాచరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం వీరికి దేవస్థానం వేద పండితులు ఆశీర్వచనములు అందించగా కార్య నిర్వహణ అధికారి వి. సుబ్బారావు స్వామి వారి ప్రసాదాన్ని చిత్రపటాన్ని అందించారు. కార్యక్రమంలో పీఆర్వో డివిఎస్ కృష్ణారావు, సహాయ కార్య నిర్వహణ అధికారి కొండలరావు, సహాయ కమిషనర్ రామ్మోహన్ రావు ఇతర ఆలయ అధికారులు ఉన్నారు.

## సిఐటియు నాయకుడు రొంగల అరెస్ట్ పై నిరసనలు.





### అక్రమ కేసును ఎత్తి వేయాలని కార్మికుల డిమాండ్.

**ఏలేశ్వరం, పెన్ పవర్, జనవరి 1:** సిఐటియు నాయకుడు రొంగల ఈశ్వరరావు ను ఏలేశ్వరం పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి కేసు బనాయించారని నిరసిస్తూ బుధవారం కార్మికులు భారీ ఎత్తున నిరసనలు తెలిపారు.

మండల పరిధిలోని చిన్నింపేట జీడిపిక్కల ఫ్యాక్టరీ అర్థాంతరంగా మూసివేసి 409 మంది రోడ్డున పడ్డ కార్మికుల తరపున 47 రోజులుగా పోరాటం చేస్తున్న సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యుడు రొంగల ఈశ్వరరావు అక్రమ అరెస్టు నిరసిస్తూ ఏలేశ్వరం బాలాజీ చౌక్ సెంటర్లో కార్మికులు రాస్తారోకో, ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో ఈశ్వరరావు పై పోలీసులు పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు దువ్వ శేషు బాబ్జి మాట్లాడుతూ జీడిపిక్కల ఫ్యాక్టరీని మూసివేయడంతో రోడ్డును పడ్డ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని నిర్వహిస్తున్న ఆందోళనలకు రొంగల ఈశ్వరరావు నాయకత్వం వహిస్తున్నారనే అక్రమ కేసు పెట్టి మంగళవారం ఏలేశ్వరం పోలీస్ స్టేషన్ లో ఉంచారని ఆరోపించారు. కంపెనీ యాజమాన్యం, ప్రజాప్రతినిధులు ఒత్తిడి మేరకు కేసు నమోదు చేశారని ఆరోపించారు. నాయకుడు పై కేసు పెడితే కార్మికులు ఉద్యమాన్ని నిలిపివేస్తారని కుటిల ప్రయత్నాలు సాగవు అన్నారు. సిఐటియు నాయకులు అక్రమ కేసులకు భయపడేది లేదని హెచ్చరించారు. ఉపాధి కోల్పోయిన కార్మికులకు వెంటనే ఉపాధి కల్పించాలని, అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ జనవరి 2 న జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. అప్పటికి సమస్య పరిష్కారం కాకపోతే ఈ నెల 5న చలో కలెక్టరేట్ నిర్వహిస్తామన్నారు. అనంతరం కార్మికులు స్థానిక పోలీస్ స్టేషన్ కు చేరుకొని నిరసన చేపట్టారు .పోలీస్ సిబ్బందితో అక్రమ కేసు పై చర్చించారు. ఈ కార్యక్రమాల్లో సిఐటియు కార్యదర్శి చంద్రమళ్ళ పద్మ, వర్కింగ్ కమిటీ సభ్యుడు రొంగల ఈశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు, సిఐటియు నాయకులు పిల్లా రాంబాబు, ఎస్ కె పద్మ, నెక్కిళ్ళ శ్రీను, కొల్లి సతీష్ కుమార్, నిట్ల శ్రీను జీడి పిక్కల ఫ్యాక్టరీ కార్మిక నాయకులు ఏ వీరబాబు చక్రధర్ గోవిందు, ధర్మాజీ, లోవరాజు, అన్నపూర్ణ, భాగ్యలక్ష్మి, జయలక్ష్మి, వరలక్ష్మి, సత్య, చంటి, కార్మికులు పాల్గొన్నారు.

## సువర్ణ రాజుకు జనసేన తరపున శుభాకాంక్షలు



**గోపాలపురం, పెన్ పవర్, జనవరి 1.** గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజును పలువురు జనసేన నాయకులు బుధవారం కలిశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నియోజకవర్గంలోని గోపాలపురం, దేవరపల్లి, నల్లజర్ల, ద్వారకాతిరుమల మండలాలకు చెందిన జనసేన వీర సైనికులు, అభిమానులు, నాయకులు, కార్యకర్తలు సువర్ణ రాజును కలిసి పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## అంగరంగ వైభవంగా లక్ష తులసి అర్చన.



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 01:**నిత్య ఉత్తరముఖ సింహద్వార శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంగా విరాజిల్లుతున్న చింతలూరు శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా జనవరి 1వ తేదీ, బుధవారం నాడు అంగరంగ వైభవంగా లక్ష తులసి అర్చన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నుంచే స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు,పూజలు, హెూమాలు నిర్వహించారు. అనంతరం లక్ష తులసి అర్చన కార్యక్రమాన్ని జరిపారు.వేదోక్తంగా శాంతి కల్యాణాన్ని జరిపించారు. అభిషేక నిర్వహణ వేళ రఘుకులతిలకుడైన శ్రీరామునిగా స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు.లక్ష తులసి అర్చన అనంతరం స్వామివారి అలంకారదర్శనంతో భక్తులు ఆనందపరవశులయ్యారు.గోవింద నామస్మరణతో ఆలయ పరిసరాలు ప్రతిధ్వనించాయి. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిపించారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు.



**కె గంగవరం పెన్ పవర్ జనవరి 1**.కె గంగవరం మండలం లో అన్ని గ్రామాలలోను నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు యువత కేక్ కట్ చేసుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఘనంగా నిర్వహించుకున్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వి ఎస్ ఎం కాలేజీ వద్ద కూటమి నాయకులు,కార్యకర్తలు,అధికారులు శుభాకాంక్షలు తెలిపిన ఘనంగా సత్కరించారు.కె గంగవరం మండలం కోటిపల్లి గ్రామంలో కూటమి నాయకులు పప్పుల శ్రీనుబాబు(రేవు శ్రీను) స్వగృహం వద్ద మండల నాయకులు, అధికారులు, అభిమానులు, సచివాలయం సిబ్బంది గ్రామ సర్పంచులు తదితరులు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు.కే గంగవరం మండలం కోటిపల్లి గ్రామంలో సర్పంచ్ పెమ్మాడి బేబీ సత్తిబాబు స్వగృహం నందు కార్యకర్తలు అభిమానులు శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు.కే గంగవరం మండలం ఎంపీపీ పంపన నాగమణి సుబ్బారావు స్వగృహం వద్ద మండల నాయకులు, అధికారులు, సచివాలయం సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు.

## పేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 1:** కాకినాడ పట్టణానికి చెందిన పండు, దివ్య దంపతులు ఆర్థిక సహాయంతో బుధవారం నూతన సంవత్సరం పురస్కరించుకుని క్యాండిల్ యూత్ వాలంటీ ఆర్గనైజేషన్ చైర్మన్ జుత్తుక నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జగ్గంపేట మార్కెట్లో ఉంటున్న వారికి, భిక్షాటన చేసుకునే వారికి, బొమ్మలు తయారుచేసి దుర్భరమైన జీవితం గడుపుతున్న 50 మందికి దుప్పట్లు, పళ్ళు, పిల్లలకు బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ఇటువంటి పండగ సందర్భాలలో కొంతమంది పేదవారిని గుర్తించి సంవత్సరానికి ఒకసారి అయినా ఇలాంటి సేవా కార్యక్రమం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ సజ్జ జై జీవన్ కుమార్, క్యాండిల్ యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ సభ్యులు కరుణ్ కుమార్, అడ్డాల రాజేష్, ప్రసాద్, నూకరాజు, తేజ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఆశీర్వాదాలు తీసుకున్న మద్దిపాటి



**గోపాలపురం, పెన్ పవర్, జనవరి 1.**నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను కలిసి ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఎమ్మెల్యే మద్దిపాటికి నారావారి కుటుంబంతో విడదీయరాని బంధం ఉంది. ఈ నేపథ్యంలో నూతన సంవత్సరం ప్రారంభం మొదట రోజు తన ఇష్టమైన నాయకుడు అయిన చంద్రబాబును కలిసి ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీఎం ఆశీర్వాదాలు తీసుకున్నారు.

# కాలం కానీ కాలంలో జీడి కాయలా....







**గోపాలపురం,పెన్ పవర్, జనవరి 1:**కాలానుగుణంగా వివిధ రకాల కాయలు కాస్తూ పంటలు పండిస్తూ ఉండడం మానవ అనవాయితీ. అయితే కాలంతో సంబంధం లేకుండా కొన్ని కొన్ని పంటలు పండి పంట చేతికి రావడం విశేషం. వివరాల్లోకి వెళితే మెట్ట ప్రాంతంలో వేలాద్రి ఎకరాల్లో జీడి, మామిడి తోటలు విస్తరించి ఉన్నాయి. వీటి పంట కాలం ఏప్రియల్ ,మే నెలలు. ఫిబ్రవరి మార్చి నెలల్లో చెట్లు పూత పూసి అక్కడక్కడ కాయలు కాసే అవకాశం ఉంది. అయితే ప్రస్తుతం జీడి,మామిడి తోటలు అందుకు భిన్నంగా ఉన్నాయి. హైబ్రిడ్ రకానికి చెందిన జీడి మామిడి చెట్లు నవంబర్ నెల నుండి పూత పూసి డిసెంబర్ లో కాయలు కాసాయి. ప్రస్తుతం పంట చేతికి వచ్చింది. చెట్లకు పూతతో పాటు పిందే,గింజలు, కాయలు ఉన్నాయి. తోటల యజమానులు కూలీలతో జీడి మామిడి గింజలు ఏరుస్తున్నారు. దేశవాలీ రకానికి చెందిన జీడి తోటలు కేవలం వేసవికాలంలో మాత్రమే కాపు కాస్తాయి. ఈ హైబ్రిడ్ రకానికి చెందిన తక్కువ వయసు కలిగిన చెట్లు ఇటు వేసవిలోనూ అటు సీత కాలంలోనూ కాపు కాసి రైతులకు కాసులు కురిపిస్తున్నాయి అనడంలో ఎటువంటి సందేహము లేదు. గత రెండు మూడు ఏళ్లుగా ఈ హైబ్రిడ్ తోటలు ఈ విధంగానే కాపు కాస్తున్నాయి. జీడిగింజలు సైతం తెల్లగా నాణ్యంగా ఉండడంతో మార్కెట్ లో వాటికి గిరాకీ ఉంది. ప్రస్తుతం జీడిగింజల ధర ఆశాజనకంగా ఉండడంతో రైతులు ఈ గింజలను అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఏడాదికి రెండుసార్లు కాపు కాసే ఈ చెట్లు కారణంగా తమకు కొంత అదనంగా ఆదాయం వస్తుందని రైతులు చెబుతున్నారు. ఏది ఏమైనా ఈ జీడి మామిడి చెట్లు ఏడాదికి రెండుసార్లు కాపు కాసి రైతులకు అధిక ఆదాయాన్ని ఇవ్వడంతో పాటు కూలీలకు సైతం పని కల్పిస్తూ ఉండడం పట్ల పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ కాలంలో కాసిన పచ్చి జీడిగింజలను రామచిలుకలు, కాకులు వంటి కొన్ని రకాల పక్షులు పాడు చేస్తున్నాయని వాటి వలన దిగుబడి తగ్గుతుందని రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఆదాయాన్ని ఇచ్చే ఇటువంటి పంటలపై ఉద్యానవన శాఖ అధికారులు దృష్టి పెట్టి రైతులకు కొన్ని సూచనలు సలహాలు ఇస్తే బాగుంటదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వేసవి మాదిరిగా అధిక దిగుబడులు వచ్చే విధంగా చర్యలు చేపడితే రైతులకు మరింత ఆదాయం సమకూరుస్తుందని భావిస్తున్నారు.

# విధులకు డుమ్మా కొట్టలేరిక!

- రెండు పూటలా ముద్రపడితేనే పూర్తి వేతనం
- సచివాలయ ఉద్యోగుల హాజరు నమోదులో మార్పులు



సచివాలయంలో విదులో ఉద్యోగులు

**ఏలూరు జనవరి 1( పెన్ పవర్ ):** గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు చాలా చోట్ల అందుబాటులో ఉండట్లేదు. క్షేత్రంలో ఉన్నామంటూ విధులకు డుమ్మా కొడుతున్నారు. దీనిపై ఫిర్యాదుల నేపథ్యంలో హాజరు నమోదులో కూటమి ప్రభుత్వం మార్పులు చేసింది. పౌర సేవలకు ఇబ్బంది ఇబ్బందులు కలగకుండా ప్రజలకు సచివాలయ ఉద్యోగులు అందరూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంది. ఇకపై విధులకు డొమ్మా కొట్టడం కుదరదు. రెండు పూటలా ముఖ ఆధారిత,లేదా బయోమెట్రిక్ హాజరు వేస్తేనే ఆరోజు వేతనం ఇచ్చేలా పగడ్బందీ పర్యవేక్షణ వ్యవస్థకు రూపకల్పన చేశారు.

పథకాల అమలులో కీలకం

క్షేత్రస్థాయిలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో సచివాలయ ఉద్యోగులు కీలకంగా మారారు. ప్రతి పౌర సేవకు సచివాలయానికి వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. వివిధ రకాల సర్వేలను కూడా ఓటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చేపడుతోంది. పింఛన్లు కూడా వీరి ద్వారానే పంపిణీ చేయిస్తోంది. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమల్లోకి రానున్నాయి. ఉద్యోగుల్లో జవాబు దారి తనం పెంచేలా చర్యలు తీసుకున్నారు.

రెండుసార్లు చాలు :

వైకాపా ప్రభుత్వంలో సచివాలయ ఉద్యోగులు రోజుకు మూడుసార్లు హాజరు వేయాల్సి వచ్చేది.

ఉదయం 10, మధ్యాహ్నం 3,సాయంత్రం 5 తర్వాత హాజరు వేస్తే వేతనం ఇచ్చేవారు. మూడు పూటల హాజరు నమోదు ప్రక్రియలో మధ్యాహ్నం, సాయంత్రం చాలామంది ఉద్యోగులు హాజరు వేస్తున్నారు. ఉదయం రాకుండానే ఒకరోజు వేతనం తీసుకునేవారు. ఇప్పుడు అలాకాకుండా ఎట్టి పరిస్థితుల్లో ఉదయం 10 గంటల లోపు, సాయంత్రం 5,5.30 ముఖ ఆధారిత హాజరు వేసేలా చర్యలు తీసుకున్నారు. రెండు పూటలా ఆరోజు విధుల్లో ఉన్నట్లు భావించి వేతనం చెల్లిస్తారు. ఒక పూట హాజరు వేస్తే సగం వేతనం అందిస్తారు. ఈ మేరకు డి ఎస్ డబ్ల్యూ ఎస్ హాజరు యాప్ 2.2 వెర్షన్ రూపకల్పన చేశారు.

# మానవతా ఆధ్వర్యంలో నూతన వస్త్రాల పంపిణీ



**గోపాలపురం,పెన్ పవర్, జనవరి 1:**నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మానవత స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో వేళ్ళ చింతలగూడెం లో వృద్ధులకు వస్త్రాలు బహూకరించారు.సంస్థ సభ్యులు ఎన్.వీర్రాజు, జె. శేఖర్, లైన్మెన్ శేఖర్, బి.త్రీనాథ్, డి.గోపాలకృష్ణ, ఎల్ఐసి లక్ష్మణరావు, జె. సూర్య చంద్రం, పి.సత్తి కృష్ణారెడ్డి, కుక్కలా కీర్తి కుమార్ ఆర్థిక సహాయంతో వందమంది వృద్ధులకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఒకరిపై ఒకరు ద్వేషాన్ని పెంచుకోకుండా ప్రేమను రాగాలతో ఉండాలని సంస్థ సభ్యులు కోరారు.

# ఎమ్మెల్యేకి పోలీసులు శుభాకాంక్షలు



**జీలుగుమిల్లి, పెన్ పవర్, జనవరి 1:** పోలవరం ఎమ్మెల్యే చిరి బాలరాజు కి పోలవరం డివిజన్ పోలీసులు శుభాకాంక్షలు తెలిపారు. పోలవరం డిఎస్పి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం బ్రింకలపాడు క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సరం పురస్కరించుకొని ఎమ్మెల్యేని కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో పోలీసు శాఖ అంటే ఎంతో గౌరవం ఉందని అన్నారు. గ్రామాలు ప్రశాంతంగా ఉన్నాయంటే పోలీస్ శాఖ వారి వలన అని అన్నారు. పోలీస్ సిబ్బంది ప్రజల పట్ల స్నేహభావంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి, పోలవరం, కుకునూరు సిఐలు బి వెంకటేశ్వరరావు, పి బాల సురేష్ బాబు, రమేష్ బాబు, జీలుగుమిల్లి ఎస్సై పి నవీన్ కుమార్ తో పాటు ఆరు మండలాల ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ నేత నల్లా పవన్ కు శుభాకాంక్షలు వెల్లువ



**అమలాపురం రూరల్, పెన్ పవర్, జనవరి, 1:**అమలాపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండెపూడి సత్యనారాయణ ఆధ్వర్యంలో బిజెపి జాతీయనేత, విష్ణు శ్రీ అధినేత నల్లా పవన్ ని బుధవారం మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ప్రెసిడెంట్ రంబాల సత్యనారాయణ, సూరిబాబు, పి వెంకటేశ్వరరావు, ప్రసాద్, కనకాల దొరబాబు,గళమ్ దినపత్రిక రిపోర్టర్ ఏపీ ఎం ఎఫ్ స్మాల్ అండ్ న్యూస్ పేపర్స్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ మోహన్ నారాయణరావు, మరియు పలువురు రిపోర్టర్లు పాల్గొనడం జరిగింది.

# ప్రజలందరూ సుభిక్షంగా సుఖ సంతోషాలతో జీవించాలి...





- ఎమ్మెల్యే నల్లమిల్లి...

**అనపర్తి,పెన్ పవర్,జనవరి 1:** పాత జ్ఞాపకాలు మదిన నింపుకుని కొంగొత్త ఆశలతో కోటి ఆలోచనలతో 2025 నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ నుంచి అనపర్తి వరకు ప్రజలందరూ సుభిక్షంగా, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుని కోరుతున్నట్లు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. కొత్త సంవత్సరంలోకి అడుగుతున్న సందర్భంగా ప్రజల ఉద్దేశించి మాట్లాడారు. 2024 మధ్యమంలో రాక్షస పాలనకు ప్రజలు చరమగీతం పాడారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన నుంచి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నదన్నారు. ఇప్పటికే చంద్రబాబు నాయుడు ఎన్నికలలో హామీలుగా ఇచ్చిన పలు పథకాలను ఇప్పటికే అమలు చేశారని రానున్న రోజులలో సూపర్ సిక్స్ పథకాలలో మిగిలిన పథకాలు కూడా అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం కసరత్తులు చేస్తుందన్నారు. రానున్న కాలంలో ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆదాయ వనరులతో అభివృద్ధి పదం వైపు వడి వడిగా అడుగులు వేసేందుకు భగవంతుడు వారికి శక్తి యుక్తులను అందించాలని కోరుకుంటున్నానన్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేయడానికి ఆయన అభిమానులు, కార్యకర్తలు, బారులు తీరారు. ఆయన స్వగ్రామైన రామవరం లో ఆయనని కలవడానికి వచ్చిన వారితో గంటల పాటు ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది. ఉదయం నుంచి జాతర మాదిరిగా సాగింది. నాలుగు మండలాల నుంచి బృందాలుగా ఏర్పడి రామకృష్ణారెడ్డికి శుభాకాంక్షలు చెప్పడానికి తహతహలాడారు. బ్రాహ్మణోత్తములు రామకృష్ణారెడ్డి దంపతులకు మంచి జరగాలని వేదశీర్వచనాన్ని అందజేశారు.

వేలాది సంఖ్యలో వచ్చిన అభిమానులను ఒక్కరొక్కరిని పేరు పెట్టి పలకరిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు కార్యక్రమం జరిగింది. ఒకపక్క ఎమ్మెల్యే హోదాలో రామకృష్ణారెడ్డిని, ఆయన తనయుడు నియోజకవర్గ దేశం పార్టీ ఇంచార్జ్ గా వ్యవహరిస్తున్న మనోజ్ రెడ్డి ని కూడా భోకెలతో, శాలువాలు, పూలమాలలు, స్వీట్ ప్యాకెట్లతో శుభాకాంక్షలు తెలిపారు.





# మరమ్మతుల పేరిట మెక్కేసారు!

గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటిని పంపింగ్ చేసే మోటార్ల నిర్వహణను గత పాలకులు గాలికి వదిలేసారు. మరమ్మతుల పేరిట ఏటా గ్రామ పంచాయతీలు రు. లక్షల్లో ఖర్చు చూపినా... వాటి బాగున్న విస్మరించి నిధులు నొక్కేసారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయమై అప్పట్లో తెదేపా సర్పంచులు కొంతమంది ఫిర్యాదు చేసినా చర్యలు లేవు. ప్రస్తుతం... అవి తరచూ మొరాయిస్తుండడంతో ఆ పరిధిలోని ప్రాంతాలకు నీటి సరఫరా నిలిచిపోయి ఇక్కట్లు తప్పడం లేదు.

- నిర్వహణ కొరవడి మొరాయిస్తున్న మోటార్లు
- గ్రామాల్లో తరచూ నీటి సరఫరాకు ఆటంకాలు

**ఏలూరు జనవరి 1( పెన్ పవర్):** జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తాగు నీటిని అందించే చెరువుల నుండి పంపు షెడ్ల వద్ద మోటార్లతో ఫిల్టర్ బెడ్లలో తాగునీటిని నింపేందుకు గ్రామ పంచాయతీలు పంపు హౌస్ ల వద్ద మోటార్లను అమర్చారు. ఈ పంప్ హౌస్ లకు అక్కడక్కడ స్టాండ్ బై మోటార్లు ఉన్నాయి. తాగునీటిని నింపే మోటార్లకు నిర్వహణ లేక తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. అయితే పంచాయతీ సిబ్బంది, పాలకవర్గాలు కుమ్మక్కై 15 ఆర్థిక సంఘం నిధులు గోల్మాల్ చేస్తున్నారని ఆరోపణలు వెలువడ్డాయి. వీటి రిపేర్ల కోసం ఒక్కొక్క మండలంలో రిపేర్లు ఖర్చు రు.లక్షల్లో చెల్లించినట్లు లెక్కల్లో చూపారు. ఈ విధంగా మోటార్ల రిపేర్లకు, కొత్త వాటిని కొనుగోలుకు ఖర్చు సుమారు కోటి రూపాయల వరకు ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి డిసెంబర్ వరకు నిధులు డ్రా చేసినట్లు సమాచారం. ఒక్కో మండలంలో 20-30 వరకు గ్రామ పంచాయతీలు ఉన్నాయి. క్షేత్రస్థాయిలో పంచాయతీ మోటార్ల రిపేర్లకు రెండు మూడు మండలాలకు ఒక టెక్నీషియన్ ను నియమిస్తే కొంతవరకు ఖర్చు తగ్గుతుందని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**నిధులు ఖర్చవుతున్నా....**

మేజర్ గ్రామపంచాయతీలలో ఓ హెచ్ ఆర్ ల వద్ద స్టాండ్ బై మోటార్లు ఉన్న అవి మూలనే ఉంటున్నాయి. పంపుసెట్ల ఆపరేటర్లు మోటార్ లో ఆన్ చేసి వెళ్లిపోవడంతో, ట్యాంకులు నిండిన తర్వాత నీటి వృధాతోపాటు, విద్యుత్ వృధా, మోటార్లు కాలిపోయి వాటి సామర్థ్యం కూడా దెబ్బతింటుంది. సిబ్బంది నిర్లక్ష్యంతో రిపేర్లకు గురై, ఆ ప్రభావం నీటి సరఫరా పై పడి ప్రజలు తాగునీటి ఇక్కట్లకు గురవుతున్నారు.

**కానరాని స్టాండ్ బైలు**

నిబంధనల ప్రకారం రెండు మోటార్లకు ఒక స్టాండ్ బై అందుబాటులో ఉండాలి. ఉన్న వాటిలో ఏదైనా రిపేరుకు వస్తే ఇబ్బంది లేకుండా దానిని వినియోగించాలి. పాడైన దానిని వెంటనే బాగు చేయించి వినియోగంలోకి తేవాలి. ఈ ప్రక్రియ సరిగా సాగడం లేదు. ఈ విషయమై అధికారుల పర్యవేక్షణ ఉండటం లేదు.

గతంలోనే తెదేపా నేతల ఫిర్యాదు : మోటార్ల మరమ్మతుల పేరిట గ్రామ సచివాలయ వ్యవస్థ ఏటా రు. 50 లక్షల నుండి రు. కోటి రూపాయల వరకు చెల్లిస్తున్నారు. పెట్టే ఖర్చులు దీనికి అదనం. పేరుకు బాగు చేస్తున్నట్లు చెబుతున్నా, ఈ వ్యవహారంలో నిధులు గోల్ మాల్ జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఏ మోటారుకు ఎప్పుడు మరమ్మతు చేశారు, తరువాత అది ఎన్ని రోజులు పనిచేసింది అన్న పరిశీలన ఉండటం లేదు. ఈ సమాచారం అంతా నమోదు చేయాల్సి ఉన్నా, ఆ ప్రక్రియ కూడా సరిగా సాగడం లేదు. మండల, డివిజన్, జిల్లాస్థాయి అధికారులు వీటిపై వివరాలు కోరడం లేదు. కోరిన వివరాలు పంపినా చర్యలు ఉండటం లేదు.

# వేళ్ళచింతలగూడెంలో సంక్రాంతి పోటీలకు వేళాయెరా

**గోపాలపురం ,పెన్ పవర్, జనవరి 1:**మండలంలోని వేళ్ళ చింతలగూడెం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సాంప్రదాయబద్ధంగా జరిగే ఆటల పోటీలు గురువారం ఘనంగా ప్రారంభం కానున్నాయి. గ్రామ సంక్రాంతి సంబరాల కమిటీ ఆధ్వర్యంలో గోదాదేవి రంగనాధుల కళ్యాణాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా వివిధ పోటీలు నిర్వహించడం ఆనవాయతీ. మధు-రంగా ఫౌండేషన్, స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు సౌజన్యంతో ఈ ఏడాది పోటీలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రస్థాయి క్రికెట్ , కబడ్డి, వాలీబాల్ వంటి పోటీలు జరుగునున్నాయి. ఈనెల రెండవ తేదీ నుండి 15వ తేదీ వరకు జరగనున్న క్రికెట్ పోటీలను గురువారం ప్రముఖులు ప్రారంభించనున్నారు. ఆ పోటీల్లో విజేతకు 1,50,000, ద్వితీయ స్థానం సాధించిన వారికి 75000, తృతీయ స్థానంలో నిలిచిన వారికి 30000 ప్రోత్సాహక, ప్రత్యేక బహుమతులు నగదు రూపంలో అందించనున్నారు. ఈ పోటీలకు సంబంధించి ఇప్పటికే సర్వం సిద్ధం చేశారు. గత 20 రోజులుగా క్రీడ మైదానం ఏర్పాట్లలోనే నిర్వాహకులు నిమగ్నమై ఉన్నారు. ఇప్పటికే ఎమ్మెల్యే వెంకట్రాజు ,మధు-రంగా ఫౌండేషన్ ప్రతినిధి మధు కృష్ణ రెండుసార్లు క్రీడ మైదానాన్ని సందర్శించి ఏర్పాట్ల గురించి చర్చించారు. దాదాపు 16 రోజులపాటు జరిగే ఈ సంబరాలు చూపర్లను కనువిందు చేయనున్నాయి. ప్రతిరోజు పండగే అన్న చందంగా గ్రామంలో ఏ మూలన చూసిన జనాలే దర్శనమిస్తూ ఉంటారు. ఒకవైపు కబడ్డీ పోటీలు మరోవైపు 7వ తేదీ నుండి వాలీబాల్ పోటీలు జరగనున్నాయి. ఆ పోటీలో విజేతలకు ప్రథమ స్థానానికి 50,000 ద్వితీయ స్థానానికి 40000 తృతీయ స్థానానికి 30000 బహుమతులు ఇవ్వనున్నారు. అలాగే స్త్రీ పురుషులకు కబడ్డి పోటీలు ఈనెల 11, 12,13 వ తేదీల్లో జరుగుతాయి. ఎనిమిది మహిళలు,ఎనిమిది పురుషుల జట్టులు వేరువేరుగా తలపడనున్నాయి. మహిళా జట్టు విజేతకు 1,50,000 ద్వితీయ స్థానానికి 1,00,000 తృతీయ స్థానానికి 75000 నాలుగో స్థానంలో నిలిచిన వాళ్లకి 50000 రూపాయలు తో పాటు కప్పు అందించనున్నారు. పురుషుల విభాగంలో ప్రథమ స్థానం నిలిచిన చెట్టుకు 50,000 ద్వితీయ స్థానానికి 40000 ద్వితీయ స్థానానికి 30000 కప్పు అందించడం జరుగుతుంది. ఈ సంబరాలను పురస్కరించుకొని ఇప్పటి నుంచే గ్రామాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు.

# జడ్ ఆర్ యు.సి మెంబర్ గా రవి అగర్వాల్



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 1:**దక్షిణ మధ్య రైల్వే జోనల్ సలహా మండలి సభ్యు నిగా తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన రవి అగర్వాల్ నియమితులయ్యారు. ఆ మేరకు దక్షిణ మధ్య రైల్వే నియామక ఉత్తర్వులు జారీ చేసింది. వ్యాపార వాణిజ్య అనుభవం ఉండి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులుగా సుదీర్ఘ కాలం సేవలను అందించిన రామచంద్ర అగర్వాల్ కుమారుడు రవి అగర్వాల్ చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి గా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ప్రముఖ వ్యాపార వాణిజ్య కేంద్రంగా, విద్యా కేంద్రం గా ఉన్న తాడేపల్లి గూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి కి కృషి చేస్తానని రవి అగర్వాల్ తెలిపారు . ఇక్కడి ప్రయాణీకుల, వ్యాపార సంస్థల అవసరాల మేరకు మరిన్ని సూపర్ ఫాస్ట్, ఎక్స్ ప్రెస్ రైళ్లు గూడెం లో హాల్ట్ ఏర్పాటు చేసేందుకు, గూడ్స్ రైళ్ల కేటాయింపు కోసం రైల్వే ఉన్నతాధికారుల కు విజ్ఞప్తి చేస్తామన్నారు. జెడ్ ఆర్ యు సి సి సభ్యునిగా నియామకానికి సహకరించిన కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, కన్వీనర్ ఈత కోట తాతాజి ,రైల్వే ఉన్నతాధికారుల కు రవి అగర్వాల్ కృతజ్ఞతలు తెలిపారు

# మంత్రులపై అసహనం



**విజయవాడ, జనవరి 1, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో కొందరు మంత్రులు వివాదానికి అడ్రస్ గా మారుతున్నారు. ఇది పార్టీ అధినాయకత్వానికి తలనొప్పిగా తయారైంది. కూటమిలో ఎమ్మెల్యేలంటే 164 మంది వరకూ ఉన్నారు. వారందరినీ కట్టడి చేయడం కష్టమే. కానీ మంత్రులు ఉండేది తక్కువ సంఖ్యే కాబట్టి వారిని కట్టడి చేయకుంటే రాజకీయంగా ఇబ్బందులు తప్పవని తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియాలోనే ఎక్కువ కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఈ మధ్యకాలంలో తరచూ మంత్రులు వివాదానికి తెరలేపుతుండటంతో ఏం చేయాలో పాలుపోవడం లేదు. వివాదానికి కారణమయిన మంత్రులందరూ కొత్త వారే కావడం, అందులోనూ మొదటి సారి గెలుపొందని వారే కావడంతో తొలి తప్పిదంగా భావించి చంద్రబాబు కూడా వదిలేస్తున్నారు నేతలకు డౌటు సామాజికవర్గానికి చెందిన... మంత్రి వాసంశెట్టి సుభాష్ వివాదం కూడా పార్టీకి తలనొప్పిగా మారింది. తన సామాజికవర్గానికి చెందిన పోలీసు ఉన్నతాధికారులను నియమించుకోవడం కూడా వివాదంగా మారింది. ఆ పోలీసు అధికారి కూడా సామాజికవర్గం సమావేశంలో చేసిన వ్యాఖ్యలు పార్టీని డ్యామేజీ చేశాయి. దీంతో పాటు సొంత పార్టీ నేతలను కూడా ఖాతరు చేయకుండా వైసీపీ వారికి అండగా ఉండటం కూడా వివాదంగా మారింది. దీంతో పాటు తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలను సక్రమంగా చేయకపోవడంతో చంద్రబాబు క్లాస్ పీకారు. అదే సమయంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని ఎమ్మెల్యేలు కూడా చంద్రబాబుకు అనేక మార్లు ఫిర్యాదు చేశారు. దీంతో చంద్రబాబు ఇచ్చిన వార్నింగ్ తో కొంత దిగి వచ్చారు. ఇప్పుడు కొంత దారిలో వాసంశెట్టి సుభాష్ పడినట్లు కనిపిస్తుంది. రాయచోటికి చెందిన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుటుంబం కూడా వివాదంలోకి మారిపోయింది. పోలీసుల అధికారికి మంత్రిగారి భార్య వార్నింగ్ ఇచ్చిన ఘటన కూడా వివాదంగా మారింది. రవాణా శాఖ మంత్రిగా కూడా పెద్దగా పనిచేయలేకపోతున్నారన్న విమర్శలున్నాయి. కడప జిల్లాలో ఇంత మంది ఉన్న నేతలున్నా తొలిసారి గెలిచిన వారికి ఇచ్చిన ప్రయారిటీ సీనియర్ నేతలకు ఇవ్వలేదన్న అసంతృప్తితో ఉన్నారు. దీంతో పాటు పనితీరు కూడా సరిగా లేదన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతుంది. కేవలం రాయచోటి లో గడికోట శ్రీకాంత్ రెడ్డిని ఓడించారన్నఏకైక కారణంతోనే ఆయనకు మంత్రి పదవి లభించిందన్నది వాస్తవమని ఆ ప్రాంతనేతలే అంటున్నారు. పవన్‌కి షేక్ హ్యాండిచ్చిన బొత్స? వైసీపీకి కూడా హ్యాండ్ ఇస్తున్నారంటూ జోరుగా ప్రచారం సాగింది. జనసేనలోకి మరికొన్ని రోజుల్లోనే బొత్స జంప్ అవుతున్నారు? అందుకే కనపడగానే కనిసిపోయారంటూ ప్రచారం పీక్స్‌కి చేరింది. ఈ మధ్య మంత్రి పార్థసారధి, మాజీ మంత్రి జోగి రమేష్ కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొనడం ఏపీలో రచ్చ లేపింది. ఇద్దరూ కలిసి గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణలో పాల్గొనడంపై ఇటు వైసీపీ?అటు కూటమి ప్రభుత్వంలోనూ పెద్ద చర్చకు దారి తీసింది. ప్రభుత్వ కార్యక్రమంలో జోగి రమేష్ ఎలా పాల్గొంటారంటూ ప్రభుత్వ పెద్దలు పార్థసారధిపై ఆగ్రహం వ్యక్తం చేస్తే? ఇటు వైసీపీ నుంచి జంప్ అవుతున్నారన్న ప్రచారంపై జోగి రమేష్‌ను అధిష్టానం అడిగినట్లు తెలుస్తోంది. ఇక పై రెండు ఇష్యూస్ సోషల్ మీడియా ప్రచారమైతే? జోగి-పార్థసారధి ఎపిసోడ్‌పై నేతలే విమర్శలు గుప్పిస్తూ అనుమానాలు వ్యక్తం చేశారు. అయితే జోగి రమేష్ కార్యక్రమానికి వచ్చేంతవరకు తనకు తెలియదని.. ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన్ను చూసి షాక్ అయ్యానంటూ టీడీపీ అధిష్టానానికి పార్థసారధి క్లారిటీ ఇచ్చారు. మొత్తంగా? అధికార, విపక్ష నేతలు పొరపాటున కలిసినా? మర్యాదపూర్వకంగా చేయి కలిపినా నెగిటివ్ ప్రచారం ఓరేంజ్‌లో నడుస్తోంది పవన్ కళ్యాణ్, బొత్స సత్యనారాయణ భేటీ అయ్యారన్న ప్రచారం లాంటిదే ఇప్పుడు జరిగింది. నేను పార్టీ కార్యక్రమాలకు ఎందుకు దూరంగా ఉన్నానో కార్యకర్తలకు తెలుసు. నా కొడుకు ఆరోగ్యం బోగోలేదని హాస్పిటల్ లో చికిత్స చేపిస్తున్నాను. దాదాపు నెల 15 రోజులు ఆసుపత్రి పనుల్లో బిజీగా ఉన్నాను. కానీ ప్రతిదీ భూతద్దంలో పెట్టి చూడటం సరికాదు అని హితవు పలికారు. తాజాగా విజయనగరం జిల్లాకు చెందిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కూడా వివాదానికి కేంద్రంగా మారారు. మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కు పాదాభివందనం చేశారన్నది ఇప్పుడు తెలుగుదేశం పార్టీకి తలనొప్పిగా మారింది. కొండపల్లి శ్రీనివాస్ పై సొంత సోషల్ మీడియాలోనే విమర్శలు వినిపిస్తున్నాయి. కానీ తాను బొత్సకు పాదాభివందనం చేయలేదని కొండపల్లి శ్రీనివాస్ చెబుతున్నారు. అదేసమయంలో ఇటీవల మంత్రి పార్థసారధి మాజీ మంత్రి జోగి రమేష్ తో కలసి కార్యక్రమంలో పాల్గొన్న సంఘటన కూడా పార్టీని ఇబ్బందులకు గురిచేసింది. అయితే ఆయన తెలియకుండా పోయారన్న వివరణ ఇచ్చుకున్నారు. ఇలా తొలి మంత్రివర్గంలోనే చంద్రబాబుకు గతంలోఎన్నడూ లేనివిధంగా తొలిసారి ఇబ్బందులుగా తయారయ్యారు.

# తమ్మినేని ఫ్యాన్ వదిలి... గ్లాసు పట్టుకుంటారా...



**శ్రీకాకుళం, జనవరి 1,పెన్ పవర్** సిక్కోలు జిల్లా రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో తమ్మినేని టచ్‌లోకి వెళ్లారం జరిగింది. అందుకే ఆయన గత కొన్ని రోజులుగా పార్టీ కార్యక్రమాలకు సైతం దూరంగా ఉంటున్నారని వైసీపీ శ్రేణులు భావించాయి. ఈ క్రమంలో ఏపీ అసెంబ్లీ మాజీ స్పీకర్, సీనియర్ నేత తమ్మినేని సీతారాం ఇంటికి శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వెళ్లడం ఆసక్తికరంగా మారింది. అసలే ఒక్కో కీలక నేత పార్టీని వీడుతుండటం అధినేత జగన్‌ను ఆందోళనకు గురిచేస్తోంది. ఆమదాలవలస నియోజకవర్గ ఇంఛార్జ్ మార్పు అనంతరం తమ్మినేని సీతారాం అజ్ఞాతంలోకి వెళ్లారని.. పార్టీ మీద అలిగారని జిల్లాలో ప్రచారం జరుగుతోంది. పవన్ కళ్యాణ్‌తో టచ్‌లో ఉన్నారని.. త్వరలో ఆయన పార్టీ సైతం మారతారని ఊహాగానాలు ప్రచారం అవుతున్న క్రమంలో మాజీ స్పీకర్ తమ్మినేనితో ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ భేటీ జిల్లాలో ప్రాధాన్యత సంతరించుకుంది. తమ్మినేని ఇంటికి బొత్స సత్యనారాయణ వస్తున్నారని తెలియడంతో ఆముదాలవలస ప్రస్తుత ఇంఛార్జ్ చింతాడ రవికుమార్ కూడా మాజీ స్పీకర్ నివాసానికి వెళ్లి కలిశారు. ఆమదాలవలసలోని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ఇంటికి ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వెళ్లి పరామర్శించారు. తమ్మినేని కుమారుడుకి ఇటీవల మేజర్ సర్జరీ కావడంతో బొత్స, నియోజకవర్గ ఇంఛార్జ్, వైసీపీ నేతలు ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. దాదాపు అరగంటకు పైగా తమ్మినేనితో ఎమ్మెల్సీ బొత్స, పార్టీ ఇంఛార్జ్ చర్చించారు. నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయ పరిణామాలపై సైతం వారు చర్చించినట్లు సమాచారం. బొత్స సత్యనారాయణ, నియోజకవర్గ నేతలు తనతో భేటీ సందర్భంగా మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో అధికార, విపక్ష నేతల మధ్య కలయిక వేరే లెవల్ పొలిటికల్ సిన్మా చూపిస్తోంది. అనుకోకుండా ఎక్కడైనా కలిసినా, కలిసి చెయ్యి కలిపినా, ఆత్మీయ ఆలింగం చేసుకున్నా? నెక్ట్స్ డే వేరే లెవల్ పబ్లిసిటీ జరుగుతోంది. పార్టీ జంప్ లేదంటే పర్సనల్ బెనిఫిట్స్ కోసం కలిశారంటూ ప్రచారం హోరెత్తుతోంది. సోషల్ మీడియాలో అయితే మూడు పోస్టులు ఆరు లైకులు అన్నట్లుగా పండగ వాతావరం కనిపిస్తోంది. ఇక ట్రోలర్స్‌కు ఫుల్ మీల్స్ అన్నట్లే. ఇంకిప్పుడు నమస్తే పెడితే కాళ్లు పట్టుకున్నారన్న ప్రచారం లేటెస్ట్‌గా ట్రెండ్ అవుతోంది. యస్? మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ కనిపించగానే లేచి కాళ్లు పట్టుకున్నారన్న ప్రచారం జోరుగా నడుస్తోంది. రెండ్రోజులుగా ఏపీ పొలిటిక్స్‌లో ఇదే హాట్‌టాపిక్‌గా మారింది. మంత్రి కొండపల్లి స్పందించాల్సిన అవసరం కూడా ఏర్పడింది. అయితే అదంతా తప్పుడు ప్రచారం అంటున్నారు కొండపల్లి శ్రీనివాస్. సంస్కారంతో నమస్కారం పెట్టానంటున్నారు. కొత్త నాయకత్వాన్ని బలహీనపరిచేందుకే దుష్ప్రచారం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారాయన. ఇటు బొత్స సత్యనారాయణ కూడా ఇష్యూపై రియాక్టయ్యారు. కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని? కొండలపల్లి శ్రీనివాస్‌ను బలి చేస్తున్నారన్నారు. ఇక ఆ మధ్య పవన్-బొత్స పలకరింపులపైనా ఇలాంటి వ్యవహారమే నడిచింది. అసెంబ్లీ ప్రాంగణంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఒకరికొకరు ఎదరుపడ్డారు. ఒకరుకొకరు ఎదురెళ్లి షేక్ హ్యాండ్ ఇచ్చుకుని? ఆలింగనం చేసుకున్నారు. ఇద్దరూ చిరునవ్వులు చిందిస్తూ నమస్కారం పెట్టుకుని వెళ్లిపోయారు. ఇక ఆ సీన్ బయటకొచ్చిందో లేదో? ఫుల్ ట్రెండ్ అయ్యింది. తమ్మినేనిని పరామర్శించిన అనంతరం ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. ఇటీవల సర్జరీ కావడంతో తమ్మినేని నానిని చూసేందుకు వచ్చాం. దేవుడి దయవల్ల అతడు బాగున్నాడు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ నా కాళ్లు మొక్కాడన్న వార్తలపై మాట్లాడను. ఆ వదంతులు ఎవరు పుట్టించారో, ఎవరైతే తేల్చుకోవాలో వారే దానిపై సమాధానం చెప్పుకుంటారు. నాకు సంబంధం లేని విషయం. అతనిపై ఎవరికి కోపం ఉందో, ఎందుకు అలా చేస్తున్నారో అర్థం కావడం లేదు.

# మదనపల్లె ఫైల్స్ దగ్ధం కేసులో తొలి అరెస్ట్,

**తిరుపతి, జనవరి 1,పెన్ పవర్:** చిన్నపాటి ప్రమాదం అనుకున్న స్థాయి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో రాష్ట్ర పోలీస్ యంత్రాంగం కదలాల్సి వచ్చింది. అప్పటివరకు ప్రమాదం అనుకున్న వారే ఇది ప్రమాదం కాదు కుట్ర కోణం అనేది తెరమీదకు వచ్చింది. ఆరు నెలల పాటు సాగిన విచారణ లో తొలి అరెస్ట్ నమోదైంది. ఇంకా ఎంత మంది పై చర్యలు ఉంటాయో అనేది ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది. అది మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం.. రాష్ట్ర మొత్తం కూటమి ప్రభుత్వం భారీ విజయం తో సంబరాలు చేసుకుని ఎప్పుడు ఎప్పుడు తమ నాయకులు అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేస్తారని ఎదురుచూస్తున్న రోజు. అదే జూలై 21వ తేదీ 2024.. సరిగ్గా అదే రోజు వేకువజామున అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. కార్యాలయంలోని ఫైల్స్ ఉండే గదిలో మంటలు చెలరేగి భూములకు సంబంధించిన పలు రికార్డులు అగ్గి కి ఆహుతి అయ్యాయి. ఇదంతా ప్రమాదం అనుకున్నారు. అదే కోణంలో చూశారరు. ఏపీ అసెంబ్లీలో సభ్యుల ప్రమాణ స్వీకారం జరుగుతుండగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి సమాచారం ఇచ్చారు. దీంతో వెంటనే ఆయన అందులో ఏదో కుట్ర కోణం దాగి ఉందని గ్రహించి వెంటనే రాష్ట్ర డీజీపీని, సీఐడీ చీఫ్ ను హెలికాప్టర్ ద్వారా మదనపల్లెకి పంపారు. అంతే రాష్ట్రం మొత్తం అసెంబ్లీ టూ మదనపల్లె వైపు చూసింది. పోలీస్ శాఖ లోని పలు విభాగాలు వివిధ కోణాల్లో విచారణ చేసి ఇది ప్రమాదం కాదు... కుట్ర కోణం గా భావిస్తున్నట్లు డీజీపీ వెల్లడించారు. ప్రమాదం జరిగింది సోమవారం వేకువజామున. ఆదివారం కార్యాలయం సెలవు ఉంటుంది. అయిన కూడా అక్కడీపని చేసే సీనియర్ అసిస్టెంట గౌతమ్ తేజ ఆదివారం రాత్రి వరకు కార్యాలయంలో ఉన్నట్లు గుర్తించారు. ఘటన జరిగిన వారం ముందు నుంచి సీసీ కెమెరాలు కూడా పని చేయలేదు. దీంతో మొత్తం 9 కేసులు నమోదు చేసిన విచారణ ప్రారంభించారు. ఆగస్టు 6న సీఐడీ అధికారులకు కేసు ను అప్పగించారు. సీఐడీ చేతికి ఫైల్స్ చేరినప్పటి నుంచి కేసు విచారణ వేగం పెంచుకుందాం. సుమారు ఆరు నెలల పాటు సాగిన విచారణ లో ఇందులో కీలకంగా ఉన్న వ్యక్తులను అనుమానితులు గా చేర్చారు. గత ప్రభుత్వ హయాంలో స్థానిక మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రోత్సాహంతో ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారుల సహకారంతో వేల ఎకరాలు వైసీపీ నాయకులు, వారి బంధువుల పేరుతో మార్చారని అధికార కూటమి పార్టీ ఆరోపణలు చేసింది. అదే నిజం అనేలా పుంగనూరు పరిధిలోని అటవీ శాఖ భూమిని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరుల పేరు పైకి మార్పు చేసినట్లు ప్రకటించారు. ఇలాంటి అనేక ఎకరాల విలువైన భూములను ఆక్రమించి అది బయట పడుతుందనే ఈ మదనపల్లె ఫైల్స్ ప్రమాదం జరిగిందనేది పోలీసులు కేసు నమోదు చేసిన వాటిలోని వెనుక కథ. ఈ కేసులో ప్రదానంగా ఉన్న వారిని ఇప్పటికే పలు దఫాలు విచారణ చేశారు. కొందరి ఇళ్ళల్లో సోదాలు చేసి కీలక దస్త్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో అధికారులు, స్థానిక నాయకులు, మీడియా సంస్థలకు చెందిన వ్యక్తులు ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఈ కేసులో కీలక మైన వ్యక్తి సీనియర్ అసిస్టెంట్ గౌతమ్ తేజ. ఈ కేసుకు సంబంధించి అతనిని బంగారుపాళ్యెంలో సీఐడీ అధికారులు అరెస్టు చేసి చిత్తూరు కోర్టు లో హాజరుపరిచారు. దీంతో కేసు ఓ కొలిక్కి వచ్చినట్లు అధికారులు భావిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించి నెక్ట్స్ ఎవరి పై చర్యలు ఉంటాయి.. ఎవరిని అరెస్టు చేయనున్నారు.. మరెంత మంది ఇందులో ఉన్నారనే విషయాలపై చర్చ నడుస్తోంది.

## ఆర్టీసీ ఎఫెక్ట్ నెలకు 200 కోట్ల భారం



**నెల్లూరు, జనవరి 1, పెన్ పవర్** ఎన్నికల మేనిఫెస్టోలో మరో హామీ అమలు దిశగా కూటమి ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ క్రమంలో మహిళలకు మరో గుడ్ న్యూస్ అందించనుంది. రాష్ట్రంలో ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే దిశగా చర్యలు ముమ్మరం చేసింది. ఈ మేరకు పలువురు ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు కీలక చర్చలు జరిపారు.. ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం అమల్లో ఉన్న కర్ణాటక, ఢిల్లీ, తెలంగాణ రాష్ట్రాల్లో అధ్యయనం చేస్తామని అధికారులు తెలిపారు. పూర్తి నివేదికను వీలైనంత త్వరగా అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఉగాది నాటికి పథకం అమల్లోకి తెచ్చేలా పనులు వేగవంతం చేయాలని నిర్దేశించారు. కాగా, ఇటీవలే ఈ పథకం అమలుపై ప్రభుత్వం మంత్రుల కమిటీని ఏర్పాటు చేసింది. రవాణా శాఖ మంత్రి ఎం.రామ్‌ప్రసాద్‌రెడ్డి సారథ్యంలో ఏర్పాటు చేసిన కమిటీలో కన్వీనర్‌గా రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి, సభ్యులుగా మంత్రులు వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి ఉన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తే భారీగా ప్రయాణికుల రద్దీ పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. రోజుకు సగటున 10 లక్షల మంది వరకూ ప్రయాణికుల సంఖ్య పెరుగుతుందని భావిస్తున్నారు. ఇప్పుడున్న వాటికి అదనంగా 2 వేల బస్సులతో పాటు.. 11,500 మంది సిబ్బందిని నియమించాలని చెబుతున్నారు. ఎంత రాబడి తగ్గుతుంది.?, ప్రభుత్వానికి ఎంత మేర భారమవుతుంది.?, ఏయే బస్సులకు డిమాండ్ పెరుగుతుందనే వివరాలతో ఇప్పటికే ఆర్టీసీ అధికారులు ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి అందజేశారు. ప్రస్తుతం ఆర్టీసీలో నిత్యం 44 లక్షల మంది ప్రయాణం సాగిస్తుండగా.. ఇందులో పాస్ హోల్డర్లు కాకుండా రోజుకు 27 లక్షల మంది టికెట్లు కొనుగోలు చేస్తారు. ఈ పథకం అమలు చేస్తే ప్రస్తుతం బస్సుల్లో 68 - 69 శాతంగా ఉన్న ఆక్యుపెన్సీ రేషియో.. 95 శాతానికి చేరుతుందని అధికారులు అంచనా వేశారు. తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తే అక్కడి ఓఆర్ 95 శాతానికి చేరింది. మొత్తం 5 రకాల సర్వీసులు కలిపి అదనంగా 2 వేల బస్సులు కావాలని అధికారులు లెక్కలు తేల్చారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా పథకం అమలు కావాలంటే 5 వేల మంది డ్రైవర్లు, మరో 5 వేల మంది కండక్టర్లు, 1,500 మంది మెకానిక్‌లు ఇతర సిబ్బంది కలిపి మొత్తం 11,500 మంది ఉద్యోగులు అవసరమని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం ఆర్టీసీకి టికెట్ల ద్వారా రోజు వారీ రాబడి రూ.16 - 17 కోట్లు ఉంటోంది. ఇందులో మహిళా ప్రయాణికుల ద్వారా రూ.6 - 7 కోట్లు వస్తోంది. ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తే నెలకు సగటున రూ.200 కోట్ల రాబడిని సంస్థ కోల్పోతుంది. కాగా, ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం నెలకు రూ.300 కోట్ల వరకూ జీతాలు చెల్లిస్తోంది.

## తగ్గనున్న భూముల ధరలు

**విజయనగరం, జనవరి 1, పెన్ పవర్** ఆంధ్రప్రదేశ్‌లో భూముల విలువ పెరగనున్నాయి. ఫిబ్రవరి 1 నుంచి ఈ కొత్త ధరలు అమల్లోకి రానున్నాయి. ప్రస్తుతానికి ఏ ఏ ప్రాంతాల్లో ఎంత పెంచాలనే విషయం ప్రస్తుతానికి ప్రభుత్వం సస్పెన్స్‌లో ఉంచింది. ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి, రాబోయే ప్రాజెక్టురేట్లను దృష్టిలో పెట్టుకొని రేట్లు పెంచనున్నారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని పెంచాల్సిన ధరలపై ప్రభుత్వం నివేదిక కోరింది. రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖపై మంత్రి అనగాని సత్యప్రసాద్ సమీక్ష నిర్వహించారు. రాష్ట్రానికి రెవెన్యూ అవసరమని అందుకే ప్రజలపై పెద్దగా భారం వేయకుండా ఫీజుబులిటీ ఉన్న ప్రాంతాల్లోనే భూములు రేటు పెంచబోతున్నట్టు మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వం విధానాలతో రాష్ట్ర ఖజానా పూర్తిగా దెబ్బతిన్నదన్నారు. దాన్ని ఇప్పుడిప్పుడే గాడిలో పెడుతున్నామని పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్ర రెవెన్యూ పెంచేందుకు కూడా ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు. ఇబ్బంది లేకుండా శాస్త్రియా పద్దతిలోనే భూముల విలువల పెంచబోతున్నట్టు మంత్రి అనగాని వెల్లడించారు. అభివృద్ధి కారిడార్లు, ఇతర ప్రాజెక్టులు ఉన్న ప్రాంతంలోనే రేట్లు పెంచేందుకు మొగ్గు చూపామన్నారు. గతంలో రిజిస్ట్రేష్ రేట్లు పెంచినప్పటికీ అది శాస్త్రియంగా జరగలేదని కొన్ని ప్రాంతాల్లో భూమి రేటు కంటే రిజిస్ట్రేషన్ రేటు ఎక్కువగా ఉందని తెలిపారు. అన్నింటినీ సరి చేసి న్యాయబద్దంగా వాల్యూ పెంచుతామన్నారు. కొన్ని చోట్ల రిజిస్ట్రేషన్ విలువ తగ్గే ఛాన్సు కూడా ఉందన్నారు. పెరిగిన చోట 15 నుంచి 20 శాతం మాత్రమే పెంచుతామన్నారు మంత్రి ప్రస్తుతం ఉన్న భూముల క్లాసిఫికేషన్లను మారుస్తున్నారని టాక్ నడుస్తోంది. ఏరియాను బట్టి భూమికి విలువ కట్టనున్నారు. కొత్తగా లేయర్లు, గ్రిడ్ల విధానాన్ని తీసుకురానున్నారని తెలుస్తోంది. ఇప్పటి వరకు మెట్ట, మాగాణి, కన్వర్షన్ చేసిన భూమిగా.. జాతీయ రహదారులకు ఆనుకుని ఉన్నవి.. వాటి వెనుక ఉన్నవి అంటు విభజించి చెప్పేవాళ్లు. ఇప్పుడు ఈ గ్రేడింగ్‌లో రెండు రకాలు వస్తాయని అంటున్నారు.

# తూర్పుగోదావరిలో రేవ్ పార్టీల కలకలం

**రాజమండ్రి, జనవరి 1, పెన్ పవర్** రేవ్ పార్టీపై సమాచారం అందడంతో.. టాస్క్‌ఫోర్స్ పోలీసులు, స్థానిక పోలీసులు ఒక్కసారిగా మెరుపు దాడి చేశారు. ఆ సమయంలో పురుషులు మద్యం సేవిస్తుండగా, మహిళలు నృత్యం చేస్తూ కనిపించారు. వెంటనే ఆ వేడుకను నిలిపివేసి, అందులో పాల్గొన్న 19 మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో కళ్యాణ మండపం నిర్వాకులు సత్తి బామిరెడ్డి, సత్తి రామిరెడ్డి, గుంటూరుకు చెందిన ఫర్టిలైజర్స్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ రంగేటి గోపాలకృష్ణ, కాకినాడకు చెందిన ముగ్గురు, రాజమండ్రికి చెందిన మరో ఇద్దరు మహిళలతో సహా నిందితులు ఉన్నారు. వీరి వద్ద మూడు కార్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను స్పెషల్ హోమ్‌కు తరలించారు. ఇందులో అందరూ డీలర్లే ఉన్నారని, రాజకీయ నేతలు, ఇతర ప్రముఖులు ఎవ్వరూ లేరని సీఐ వై.సత్య కిషోర్ తెలిపారు. ఈ ఘటనలో ఎటువంటి గంజాయి, ఇతర మత్తు పదార్థాలు ఏమీ దొరకలేదని వెల్లడించారు. వ్యాపారాన్ని పెంచుకోవడానికే యువతులను ఎర వేస్తున్నట్లు తెలుస్తోంది. గుంటూరుకు చెందిన ఆర్. గోపాలకృష్ణ.. ఉమ్మడి గోదావరి జిల్లాలకు ఫర్టిలైజర్స్ సేల్స్ ఎగ్జక్యూటివ్‌గా పని చేస్తున్నారు. ఆయన తన వ్యాపారాన్ని విస్తరింప చేసేందుకు.. డీలర్లను దగ్గర చేసుకుని న్యూ ఇయర్ సందర్భంగా ఈ పార్టీ పెట్టారు. డీలర్లను తీసుకొచ్చి, ఒక యువతి, నలుగురు మహిళలను రప్పించి పార్టీ ఇచ్చారు. మద్యం తాగుతూ చిందులు తొక్కారు. పోలీసులు దాడి చేయడంతో ఈ వ్యవహారం బట్టబయలైంది. ఈ ఘటనపై స్పందించిన జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్.. అది రేవ్ పార్టీ కాదని అన్నారు. రేవ్ పార్టీ సంస్కృతి ఇంకా రాజమండి దరిచేరలేదని అన్నారు. ఆ ఘటన ఒక ప్రైవేట్ సంస్థకు సంబంధించినదని స్పష్టం చేశారు. మహిళలతో నృత్యాలు చేయిస్తున్నారని వచ్చిన సమాచారం దాడి చేసినట్లు తెలిపారు. అశ్లీల నృత్యాలు ఏర్పాటు చేసినందుకు కేసు నమోదు చేసినట్లు చెప్పారు. రాజమండ్రి జేఎన్ రోడ్‌లో హ్యాపీ స్ట్రీట్ దగ్గరిలో ఓ స్పా సెంటర్ ఉంది. దాంట్లో వ్యభిచారం జరుగుతుందన్న సమాచారంతో పోలీసులు దాడి చేశారు. ఆదివారం అర్థరాత్రి ప్రకాష్ నగర్ సీఐ బాజీలాల్ తనిఖీ చేశారు. అక్కడ వ్యభిచారం జరుగుతున్నట్లు గుర్తించారు. స్పా నిర్వాహకులు, ఇద్దరు విటులను ఆరుగురు బాధిత యువతులను గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకున్నట్లు సెంట్రల్ జోన్ డీఎస్పీ రమేష్ బాబు తెలిపారు. గుంటూరుకు చెందిన అంకెం వీరస్వామి స్పా సెంటర్ నడుపుతున్నారు. ఆయనపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# ఏకంగా 20 మందిని వెనక్కినెట్టి.. ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో నితీష్ రెడ్డి జోరు



**హైదరాబాద్ పెన్ పవర్:** బాక్సింగ్ డే టెస్టులో టీమిండియా ఓడినప్పటికీ.. భారత వర్ధమాన క్రికెటర్, తెలుగోడు నితీష్ రెడ్డి అభిమానుల మనసులు గెలుచుకున్నాడు. తన అద్భుత సెంచరీ(114)తో భారత జట్టుకు ప్రాణం పోశాడు. గెలిచే అవకాశాలు కల్పించాడు. ఈ మ్యాచ్ ఒక్కటే కాదు.. పెర్త్ అరంగేట్ర టెస్ట్ నుంచి అతను అంతకంతకూ మెరుగు పడుతున్నాడు. పరిస్థితులు అర్థం చేసుకొని అందుకు తగ్గట్టు ఆడుతున్నాడు. ఈ ప్రదర్శనే అతన్ని ఐసీసీ టెస్ట్ బ్యాటర్ ర్యాంకింగ్స్‌లో ముందంజ వేసేందుకు సహాయ పడింది.

ఐసీసీ బుధవారం విడుదల చేసిన టెస్టు బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో నితీశ్ రెడ్డి.. తన కెరీర్‌లో అత్యుత్తమ రేటింగ్ 528కి చేరుకున్నాడు. ఏకంగా 20 స్థానాలు ఎగబాకి 53వ స్థానానికి చేరుకున్నాడు. మరోవైపు, రెండో ఇన్నింగ్స్‌లో 84 పరుగులు చేసిన యశస్వి జైశ్వాల్(854 పాయింట్లు) ఒక ర్యాంక్ మెరుగు పరుచుకొని నాలుగో స్థానానికి చేరుకున్నాడు.

ఇక ప్రస్తుత ఆసీస్ పర్యటనలో 5 ఇన్నింగ్స్‌ల్లో కేవలం 31 పరుగులు చేసిన భారత కెప్టెన్ రోహిత్ శర్మ 40 స్థానానికి దిగజారగా.. అడపాదడపా రాణిస్తున్న పరుగుల యంత్రం విరాట్ కోహ్లీ మూడు స్థానాలు దిగజారి 24వ స్థానానికి పడిపోయాడు.

**ఐసీసీ టెస్ట్ బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత క్రికెటర్లు**

యశస్వి జైస్వాల్: 4 (854 పాయింట్లు)
రిషబ్ పంత్: 12 (701 పాయింట్లు)
శుభమాన్ గిల్: 20 (645 పాయింట్లు)
విరాట్ కోహ్లీ: 24 (633 పాయింట్లు)
రోహిత్ శర్మ: 40 (560 పాయింట్లు)
కేఎల్ రాహుల్: 41 (553 పాయింట్లు)
రవీంద్ర జడేజా: 50 (540 పాయింట్లు)
నితీష్ రెడ్డి: 53 (528 పాయింట్లు)

ఈ జాబితాలో ఇంగ్లండ్ బ్యాటర్లు జోరూట్ (895 పాయింట్లు), హ్యారీ బ్రూక్ (876) తొలి రెండు స్థానాల్లో ఉండగా.. కివీస్ సారథి కేన్ విలియమ్సన్ (867) మూడో స్థానంలో కొనసాగుతున్నాడు.

# ప్రపంచ బ్లిట్జ్ ఛాంపియన్‌షిప్.. కాంస్యం సాధించిన ప్రజ్ఞానానంద సోదరి

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచ బ్లిట్జ్ ఛాంపియన్‌షిప్ మహిళల విభాగంలో భారత గ్రాండ్ మాస్టర్ ఆర్ ప్రజ్ఞానానంద సోదరి వైశాలి కాంస్యం గెలుచుకుంది. చైనాకు చెందిన జు జినర్‌తో జరిగిన క్వార్టర్ ఫైనల్స్ పోరులో 2.5-1.5 తేడాతో విజయం సాధించి వైశాలి పతకం దక్కించుకుంది. అంతకుముందు ఆమె సెమీ-ఫైనల్‌లో చైనా ప్లేయర్ జు వెన్‌జున్ చేతిలో 0.5-2.5 తేడాతో పరాజయం పాలైంది.

**విశ్వనాథన్ ఆనంద్ ప్రసంశలు**

ప్రపంచ బ్లిట్జ్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం సాధించిన వైశాలికి ఐదుసార్లు ప్రపంచ ఛాంపియన్ విశ్వనాథన్ ఆనంద్ అభినందనలు తెలిపారు. ఆమె విజయం వెస్ట్‌బ్రిడ్జ్ ఆనంద్ చెస్ అకాడమీకి గర్వకారణమని కొనియాడారు.



# టీమిండియాకు చేదు జ్ఞాపకాన్ని మిగిల్చిన 2024... ఇలా జరగడం 45 ఏళ్ల తర్వాత ఇదే మొదటిసారి!



ఒక్క వన్డే విజయం లేకుండానే 2024ను ముగించిన భారత్

ఇలా జరగడం 1979లోనే ఆఖరిసారి

ఓవరాల్‌గా భారత్ ఎలాంటి వన్డే విజయం లేకుండా ఏడాది పూర్తి చేయడం ఇది నాలుగోసారి

2024లో టీమిండియా టీ20 ప్రపంచకప్ గెలుచుకుని అభిమానుల 17 ఏళ్ల నిరీక్షణకు తెరదించింది. అలాగే టెస్టుల్లోనూ కొన్ని అద్భుత విజయాలు నమోదు చేసింది. కానీ, వన్డేల్లోనే 2024 భారత జట్టుకు అంతగా కలిసి రాలేదు. అయితే, 50 ఓవర్ల ఫార్మాట్ లో ఈ ఏడాది టీమిండియా ఎక్కువ మ్యాచ్ లు ఆడలేదు. 2024లో శ్రీలంకతో భారత్ ఏకైక వన్డే సిరీస్ మాత్రమే ఆడింది. ఈ సిరీస్‌ను ఆతిథ్య శ్రీలంక జట్టు 2-0 తేడాతో గెలుచుకుంది. దీంతో భారత్ ఒక్క వన్డే విజయం కూడా లేకుండానే 2024ను ముగించింది. తద్వారా ఓ చెత్త రికార్డును మూటకట్టుకుంది. 45 ఏళ్ల తర్వాత భారత్ ఇలా ఓ ఏడాదిని ఒక్క వన్డే విజయం లేకుండా ముగించింది. ఆఖరిసారిగా 1979లో ఇలా జరిగింది. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడే ఇలా జరగడం. ఓవరాల్‌గా భారత్ ఎలాంటి వన్డే విజయం లేకుండా ఏడాది పూర్తి చేయడం ఇది నాలుగోసారి.



# ఇలా హీటెక్కిస్తే ఎలా పాప?

ఎస్తర్ అనిల్.. ఈ పేరు చెబితే ఎవరికీ గుర్తుకు రాకపోవచ్చు. కానీ దృశ్యం మూవీలో వెంకీ చిన్న కూతురు అనగానే ఎవరికైనా వెంటనే గుర్తుకువస్తుంది. అంతలా తన క్యారెక్టర్ ని అందరికీ గుర్తుండేలా చేసింది. ఆ సినిమాలో చిన్న పాపే ఇప్పుడు ఇంత క్యూట్ గా తయారైంది. ఇప్పుడు ఎస్తర్ సోషల్ మీడియాలో కూడా చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో తన ఫోటోలు షేర్ చేస్తూ అందరినీ అలరిస్తోంది. సోషల్ మీడియాలో ఎస్తెర్ అందాల ఆరబోతకి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. తాజాగా జీన్స్ లో చాలా క్యూట్ గా కనిపించింది. బ్లూ జీన్స్ కి బ్లాక్ కలర్ టాప్ ధరించింది. హెయిర్ ని లూస్ గా వదిలేసి మంచి ఫోటోలకు ఫోజులు ఇచ్చింది. మొన్నటికి మొన్న తెల్లని గౌనులో రాజ హంసలా కనిపించి మురిపించిన ఎస్తర్. ఆ తర్వాత దళపతి మూవీలో శోభన క్యారెక్టర్ లో కినిపించి ఆకట్టుకుంది. కాగా ఈ బ్యూటీకి ఇప్పుడు తెలుగులో ఆఫర్లు వస్తున్నట్లు తెలుస్తోంది. ఆఫర్లు కనుక కరెక్ట్ గా వస్తే మంచి హీరోయిన్ అయ్యే లక్షణాలు ఆమెలో స్పష్టంగా ఉన్నాయని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మలయాళంతో పాటుగా తెలుగు..తమిళ భాషల్లో హీరోయిన్ గా నటించేందుకు తెగ ప్రయత్నాలు చేస్తోంది. దానికోసమే ఈ హాట్ లుక్స్ తో ఇప్పటి నుంచే అందరినీ ఆకర్షించే పనిలో పడింది అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఒక్క ఛాన్స్ ఇస్తే ఆమెకు బ్రేక్ ఇవ్వడానికి మేం సిద్ధం అంటూ ఫ్యాన్స్ కూడా సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు.

2001 ఆగస్ట్ 27న కేరళలోని యనాడ్ ప్రాంతంలో జన్మించింది ఎస్తేర్ అనిల్. 2010లో నల్లవన్ చిత్రం ద్వారా చైల్డ్ ఆర్టిస్టా తన కెరీర్ను ప్రారంభించింది. 2013లో విడుదలైన దృశ్యం సినిమా గుర్తింపు తెచ్చిపెట్టింది. మొదట మళయాళం దృశ్యంలో నటించగా తెలుగులోనూ ఆ పాత్రకు ఆమెనే తీసుకున్నారు. మరి ఈ బ్యూటీ హీరోయిన్ గా తన కెరీర్ ని ఎప్పుడు మొదలుపెడుతుందో చూడాలి.

పెళ్లి సందడి సినిమా తో తెలుగు ప్రేక్షకులు శ్రీలీల పరిచయం అయ్యింది. రాఘవేంద్ర రావు మెచ్చిన అమ్మాయి అంటూ మంచి పేరును దక్కించుకున్న శ్రీలీల ప్రస్తుతం టాలీవుడ్ లో ఒక ఊపు ఊపేస్తోంది. హీరోయిన్ గా మొదటి సినిమా తో ఫ్లాప్ ను చవి చూసింది. అయినా కూడా ఈ అమ్మడి యొక్క లక్ మామూలుగా లేదు. ప్రస్తుతం టాలీవుడ్ లో అత్యధిక సినిమాలు చేస్తున్న హీరోయిన్ గా నిలిచింది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. నేను ఇండస్ట్రీలో అడుగు పెట్టి ఎక్కువ కాలం కాలేదు. ఇప్పుడిప్పుడే ఇండస్ట్రీలో నిలదొక్కుకుంటున్నాను. కనుక నేను పాత్రలను డిమాండ్ చేయడం లేదు. నాకు వచ్చిన పాత్రలను చేస్తున్నాను. అలాగే సినిమాలో నా పాత్ర అంత ఉండాలి... ఇలా ఉండాలనే డిమాండ్ అస్సలు చేయను అంటూ పేర్కొంది.

# ఆ విషయంలో ఫుల్ క్లారిటీగా ఉన్న శ్రీలీల

అందుకే మహేష్ బాబు సినిమాలో సెకండ్ హీరోయిన్ రోల్ కు ఓకే చెప్పింది... అంతే కాకుండా బాలకృష్ణ.. అనిల్ రావిపూడి కాంబోలో రూపొందుతున్న సినిమాలో కీలక పాత్రను చేసేందుకు ఓకే చెప్పింది. బాలయ్యకు కూతురుగా శ్రీలీల ఆ సినిమాలో కనిపించబోతున్నట్లుగా ఇప్పటికే క్లారిటీ వచ్చింది. తెలుగు సినిమాల్లోనే కాకుండా ఇతర భాషల్లో కూడా తాను నటించేందుకు సిద్ధంగా ఉన్నట్లుగా చెప్పుకొచ్చింది. వారంలో ఒక్క రోజు కూడా ఖాళీ లేకుండా బిజీ బిజీగా షూటింగ్ లో పాల్గొంటున్నట్లుగా చెప్పుకొచ్చింది. కెమెరా ముందుకు వెళ్లని రోజు ఏదో వెలితిగా ఉంటుంది అంటూ శ్రీలీల పేర్కొంది. మొత్తానికి శ్రీలీల తన కెరీర్ విషయంలో చాలా క్లారిటీగా ఉంది. సినిమాలను చూసేందుకు వచ్చే ప్రేక్షకులు హీరోల అభిమానులే అని... హీరోలను చూసి వారు మొదటి రెండు మూడు రోజులు థియేటర్లకు వస్తారు. కనుక వారికి సినిమాలో ప్రాముఖ్యత ఉండటంలో తప్పేం లేదు అన్నట్లుగా క్లారిటీ ఇచ్చింది.(మొత్తానికి శ్రీలీల ఈ విషయంలో చాలా క్లియర్ గా ఉండటం తో ముందు ముందు ఈమె భవిష్యత్తు బాగుంటుందనే అభిప్రాయం ను సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇదే తరహా మైండ్ సెట్ తో సినిమాలు చేయాలని అభిమానులు విజ్ఞప్తి చేస్తున్నారు. లేని పోని స్టార్ డం ఊహించుకుని ఆ సినిమా చేస్తా..



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com